

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 07 | సంచిక 226 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం, 16, జులై 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# ఓటుపై.. వేటు !



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

● ఓటు హక్కులు ఎటు పోతున్నాయి ● మందకోడిగా సాగుతున్న సర్ ప్రక్రియ ● ఓటర్ గుర్తింపు కార్డుల రద్దుకు రంగం సిద్ధం చేస్తున్నారు ● పల్లెటూర్లలో సర్ ప్రక్రియ సజావుగా సాగడం లేదు ● కలెక్టర్లకు ఉన్న పట్టుదల అధికారులకు లేదు ● రాజకీయ నాయకులే తంటాలు పడుతున్నారు ● తెలంగాణలో ఓట్ల శాతం తగ్గించడానికి కుట్రలు జరుగుతున్నాయి ● అప్లికేషన్స్ అర్థం కాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ● ఓట్ల శాతం తగ్గిస్తే ఎవరికి మేలు ● ప్రతి నియోజకవర్గంలో ఓట్ల శాతం తగ్గిపోతుంది ● సామాన్యుని ఓట్లను శాసిస్తున్న సర్ ప్రక్రియ ● డాక్టర్ బరిగెల శివ



2




**తెలంగాణలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ మందగమనంగా సాగుతోందని డాక్టర్ బరిగెల శివ విమర్శించారు. ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడంతో అనేక మంది ఓటర్లు తమ పేర్ల** నమోదు, ధ్రువీకరణ ప్రక్రియలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితి వల్ల అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, దానిని పరిరక్షించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, ప్రజలకు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి అర్హుడి ఓటు నమోదు కావడం ప్రజాస్వామ్య పరిరక్షణకు అత్యంత కీలకమని పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, అధికారులు కలిసి ఓటర్ల హక్కులను కాపాడేందుకు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఓటర్ల శాతం తగ్గకుండా ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఓటు హక్కును కాపాడుకోవడమే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే మార్గమని డాక్టర్ బరిగెల శివ అన్నారు. - హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

## పారిశ్రామికి అభివృద్ధి లక్ష్యంగా ప్రోత్సాహం

గత ప్రభుత్వాల పాలసీలను కొనసాగిస్తున్నాం

మా ప్రభుత్వానికి పాలసీ పెరాలసిస్ లేదు

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు 9 టిఎంసిల నీటికి యత్నం

దివిటిపల్లిలో అమరరాజా బ్యాటరీ ప్రారంభించిన సిఎం రేవంత్



7

## బాధితుల రక్షణలో పోలీసుల వైఫల్యంపై ఆందోళన

పోక్సో కేసుల్లో కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

చిన్నారుల భద్రతకు పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచన

రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా బాధితుల హక్కుల పరిరక్షణకు పిలుపు



2

## విభాగాధిపతిగా ఆచార్య పీఎస్ఆర్ నియామకం హర్షనీయం

ఆచార్య పి ఎస్ ఆర్ ను మనస్ఫూర్తిగా అభినందించిన రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం.

కేయూ పాలనలో భాగస్తులు అయినందుకు ఆనందంగా ఉంది.

ఆచార్య పి. శ్రీనివాసరావు లాంటి స్వభావం కలిగిన వ్యక్తులు అరుదు.

విభాగం పూర్తిస్థాయిలో బలోపేతం చెందుతుంది.

మానవీయ భవనాన్ని తీర్చి దిద్దిన ఘనత ఆచార్య పిఎస్ఆర్ దే.


స్వయంగా విభాగానికి వచ్చి మనస్ఫూర్తిగా అభినందించిన రిజిస్ట్రార్.



2

## ప్రకృతి పరిరక్షణలో విద్యార్థులు ముందుండాలి

మిషన్ ప్రకృతి అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి అడ్లూరి



6

## విద్యా హక్కు కోసం చారిత్రక పోరాటం..

కుల విద్యా పథకానికి వ్యతిరేకంగా పెరియార్ ఉద్యమం

కామరాజ్ సంస్కరణలతో తమిళనాడులో విద్యా విప్లవానికి శ్రీకారం

పేదలు, వెనుకబడిన వర్గాలకు విద్యను చేరువ చేసిన కీలక నిర్ణయాలు

భారత విద్యా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన సామాజిక ఉద్యమం



3

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ఓటుపై వేటు

**ఓటు హక్కులు ఎటు పోతున్నాయి**
**మందకోడిగా సాగుతున్న సర్ ప్రక్రియ**
**ఓటర్ గుర్తింపు కార్డుల రద్దుకు రంగం సిద్ధం చేస్తున్నారు**
**పల్లెటూర్లలో సర్ ప్రక్రియ సజావుగా సాగడం లేదు**
**కలెక్టర్లకు ఉన్న పట్టుదల అధికారులకు లేదు**
**రాజకీయ నాయకులే తంటాలు పడుతున్నారు**
**తెలంగాణలో ఓట్ల శాతం తగ్గించడానికి కుట్రలు జరుగుతున్నాయి**
**అప్లికేషన్స్ అర్థం కాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు**
**ఓట్ల శాతం తగ్గిస్తే ఎవరికి మేలు**
**ప్రతి నియోజకవర్గంలో ఓట్ల శాతం తగ్గిపోతుంది**
**సామాన్యుని ఓట్లను శాసిస్తున్న సర్ ప్రక్రియ**
**డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

సామాన్యుడికి ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుగా డాక్టర్ బరిగెల శివ అభివర్ణించారు.ఓటు హక్కు ప్రజల జీవితాలను మార్చడమే కాకుండా ప్రభుత్వాల తలరాతను మార్చే శక్తివంతమైన ఆయుధమని వర్ణించారు.రాజకీయ నాయకులు ఓట్ల శాతాన్ని కాపాడుకోవడానికి ఓట్ల శాతాన్ని పెంపొందించుకోవడానికి తీవ్రంగా కృషి చేసుకునే అవకాశాలు ఏర్పడ్డాయన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నిరంతరంగా కొనసాగుతున్న సర్ ప్రక్రియ విధానం మందకోడిగా సాగుతూ ఉండడంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సర్ ప్రక్రియపై అవగాహన లేక చాలా ప్రాంతాల్లో ప్రజల ఓట్లు గల్లంతవుతున్నాయని అభిప్రాయపడ్డారు.కొన్ని ప్రాంతాల్లోనైతే సర్ ప్రక్రియ ఓటర్ నమోదు ఫార్మ్ ఎలా నింపుకోవాలో అర్థం కాక ప్రజలు తంటాలు పడుతున్నారని పేర్కొన్నారు.రాష్ట్రంలోని అన్ని పార్టీలు ఆయా పార్టీల ఓట్ల శాతాన్ని పెంపొందించుకోవడానికి సర్ ప్రక్రియ విధానంలో లీనమైపోతుండగా ఓట్ల శాతాన్ని సర్ ప్రక్రియ రూపంలో నమోదు చేయడానికి రాష్ట్ర ప్రజలు చాలా చోట్ల ఆసక్తి చూపడం లేదని గుర్తు చేశారు.కొన్నిచోట్ల సర్ ప్రక్రియ విధానంపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన లేక ఓట్ల శాతాన్ని నమోదు చేసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారని మరికొన్ని చోట్ల సర్ ప్రక్రియ విధానం వల్ల ఏర్పడ్డ ఓట్లన్నీ గల్లంతయ్యే ఆస్కారం ఉందని సర్ ప్రక్రియ నమోదుకు ప్రజలు అంగీకరించలేకపోతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మూడవ దఫా ఎన్నికలు పూర్తికాగా మధ్యస్థంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నపాటుగా సర్ ప్రక్రియ విధానం తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మ గౌరవాన్ని పూర్తిగా దెబ్బ కొడుతుందని విశ్లేషించారు.

**సర్ ప్రక్రియతో సాధించేదేముంది..**

ప్రజల ఓట్లను కొల్లగొట్టడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సర్ ప్రక్రియ విధానంపై తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఏమాత్రం ఆసక్తిని కనపరచడం లేదని ప్రజా అసంతృప్తి స్పష్టంగా తెలియజేస్తుందన్నారు.ఇతర రాష్ట్రాల్లో సర్ ప్రక్రియ విధానం వల్ల జరిగినటువంటి ఎన్నికలలో లక్షల ఓట్లను మాయం చేసి ఎన్నికలు నిర్వహింపజేయగా కేంద్ర ప్రభుత్వానికి అనుకూలమైన పద్ధతిలో జాతీయ ఎన్నికల కమిషన్ సర్ ప్రక్రియ అనే విధానాన్ని ప్రవేశపెట్టి బిజెపి గెలుపుకు సునాయసమైన మార్గాలను ఏర్పాటు చేయడం కోసం ఆయా పార్టీల ఓట్లను గల్లంతు చేసి, మాయం చేసి ప్రజలపై సర్ ప్రక్రియ బలవంతపు ఒత్తిల్లతో సాధారణ ప్రజల ఓట్లను తీసివేస్తున్నట్లుగా ఇప్పటికే పలు రాష్ట్రాల్లో జరిగినటువంటి ఎన్నికల విధానం బయట పెట్టిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సర్ ప్రక్రియ విధానం వల్ల ఎవరికి లబ్ధి చేకూర్చడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందో తెలియదు గానీ తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ ఒడిదొడుకులు ఎన్ని ఉన్నప్పటికిని తెలంగాణ ప్రజలు ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవడం కోసం ఎంతటి పోరాటాల కైనా సిద్ధపడతారన్న సంగతిని కేంద్ర ప్రభుత్వం మర్చిపోతుందన్నారు.ఒకవైపు దేశంలో ప్రధాన దైవ మందిరాలలోని నిధులను దొంగతనాల రూపంలో ఎత్తుకెళుతుండగా తెలంగాణ రాష్ట్రంలో సర్ ప్రక్రియను అమలుపరిచే క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రజల ఓట్లను దొంగిలించడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని తెలంగాణ ప్రజలందరూ ఎప్పుడో అంచనాలు వేసుకున్నారని గుర్తు చేశారు.ప్రజల ఓట్లను తొలగించి ఈవీఎం ఎన్నికల ద్వారా రాష్ట్ర ప్రజలను మోసం చేయాలని ప్రయత్నం చేస్తున్న జాతీయ ఎన్నికల కమిషన్ ఇప్పటికే పలు రాష్ట్రాల ఓట్లను ఏ విధంగా తొలగించిందో ఆయా రాష్ట్రాల ప్రజలను ఏ విధంగా మోసం చేసిందో దేశ ప్రజలందరూ కళ్లారా చూసారన్నారు.సర్ ప్రక్రియ విధానాన్ని సరియైన విధానంలో అమలుపరచుకుంటే బిజెపికి మేలు జరుగుతుందని తెలిపారు.ఓటు హక్కులను కాపాడుకోవడం కోసంరాష్ట్ర ప్రజలు అత్యంత ఆసక్తితో ముందుకు సాగుతుండగా సర్ ప్రక్రియ విధానాన్ని తిప్పికొట్టుటకు ముందస్తుగానే కావాల్సినన్ని సన్నాహాలు ఏర్పాటు చేసుకున్నారని గుర్తు చేశారు.నాలుగున్నర కోట్ల జనాభా గలిగిన తెలంగాణలో ప్రతి జిల్లాలోని ఓట్లను సరియైన విధానంలో ఎక్కడ పొందుపరుస్తారంటూ ప్రజల అనుమానాలను ప్రభుత్వాలకు గుర్తు చేశారు.మరోవైపు మందకోడిగా సాగుతున్న సర్ ప్రక్రియ విధానం వల్ల ప్రతి నియోజకవర్గంలో వేల సంఖ్యలో ప్రజల ఓట్లు నమోదు చేయబడడం లేదని బాహాటంగా వెల్లడించారు.ప్రజల ఓట్లను తొలగించి సామాన్యుని ఓటు హక్కును కాలరాస్తూ సాంకేతిక విధానంలో ఎన్నికలు నిర్వహించబడి అనుకున్న ఫలితాలను సాధించుకుంటే తిరుగు ఉండదని భావిస్తున్నా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై బలవంతపు రాజకీయ ఒత్తిళ్లను ప్రవేశపెట్టబోతుందని ప్రజా ఆగ్రహాన్ని గుర్తు చేశారు.దేశం మొత్తంలో బిజెపి ఆగడాలు ఒక్కొక్కటి వెలుగులోనికి వస్తుండగా వేల కోట్ల రూపాయలు లక్షల కోట్ల రూపాయలు ఏ విధంగా దారి మళ్ళించబడ్డాయో దైవ మందిరాల్లో జరిగిన దొంగతనాలు దేశ ప్రజలను ఇప్పుడిప్పుడే మేల్కొనేలా చేస్తున్నాయని తెలుపుతూ అదే సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో సర్ ప్రక్రియ అమలు పరచడం వల్ల బిజెపికి మేలు జరుగుతుందని అనుకోవడం పొరపాటేనన్నారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బలనిరూపణను బలపరచుకోవడానికి అన్ని విధాల ప్రయత్నాలు చేసుకుంటుండగా గతంలో మాదిరిగానే వేగవంతంగా దూసుకు వస్తున్న ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ జాతీయ ప్రధాన పార్టీలకు ముచ్చెమటలు పుట్టిస్తుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న నూతన ఓట్ల విధానం సామాన్య ప్రజల ఓటు హక్కులను తొలగిస్తే రాష్ట్రం అల్లకొల్లంగా మారే ఆస్కారం ఉందన్నారు.ప్రతి నియోజకవర్గంలో గత ఎన్నికల్లోని కోట్ల శాతం ప్రస్తుతం నమోదు చేయబడుతున్న ఓట్ల శాతానికి ఎప్పటికప్పుడు పోల్చి చూస్తూ ప్రజల ఓట్లను గల్లంత కాకుండా అన్ని విధాలుగా జాగ్రత్త పడుతూ సర్ ప్రక్రియ కుట్రాలను తిప్పికొట్టాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.ఓట్ల శాతాన్ని నమోదు చేసుకోవడానికి నిరాసక్తితో ఉన్న ప్రజలు ఉన్నపాటుగా సర్ ప్రక్రియలో పాల్గొని ప్రతి నియోజకవర్గంలోని ఓట్ల శాతాన్ని పెంచి ప్రతి పౌరుని ప్రతి పౌరురాలిని ఓట్ల హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో సామాన్య ప్రజల ఓట్లపై జరుగుతున్న తొలగింపు చర్యల పట్ల రాష్ట్ర ప్రజలందరూ అప్రమత్తంగా ఉండటంతో పాటు అన్ని పార్టీలు ప్రజల ఓట్లు తొలగించబడకుండా లేని ఓట్లు కల్పించబడకుండా సర్ ప్రక్రియ విధానం పారదర్శకంగా జరుగుటకు తోడ్పాటు అందించగలిగితే రాష్ట్ర ప్రజలందరి ఓట్లకు డోకా లేకుండా పోతుందని గుర్తుచేస్తూ ప్రజల ఓట్ల పట్ల అధికారులు అవగాహనతో కూడిన సమావేశాలు ఏర్పాటు చేస్తూ ఓట్ల శాతాన్ని నమోదు చేసుకొనుటకు ఓట్ల శాతాన్ని పెంపొందించుకొనుటకు దోహదపడాలని సూచించారు.సర్ ప్రక్రియ వల్ల ఆశించిన ఓట్ల నమోదు శాతం పూర్తి కాకపోతే ప్రధాన పార్టీలు ఇబ్బందులు పడక తప్పవని గుర్తు చేశారు.




## షాబాద్ ఘటనపై పవన్ కళ్యాణ్ ఆందోళన సీఎం రేవంత్ రెడ్డికి లేఖ

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

తెలంగాణలో సంచలనం సృష్టించిన షాబాద్ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో బాధితులను రక్షించడంలో పోలీసులు విఫలమయ్యారని పేర్కొంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. పోక్సో కేసు నమోదైన నిందితుడికి బెయిల్ లభించడం కూడా వ్యవస్థ వైఫల్యమేనని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. ఇలాంటి కేసుల్లో పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరించి, బాధితుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పోక్సో కేసుల నిందితులకు సులభంగా బెయిల్ లభించకుండా ప్రభుత్వం కోర్టుల్లో బలంగా వాదించాలని, చిన్నారులపై జరిగే నేరాలను అరికట్టేందుకు తెలంగాణలో పోక్సో చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేయాలని ఆయన కోరారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవించే హక్కు) మరియు ఆర్టికల్ 39 (పిల్లల సంక్షేమం, రక్షణ) స్ఫూర్తికి అనుగుణంగా చిన్నారుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పవన్ కళ్యాణ్ తన లేఖలో పేర్కొన్నారు. అలాగే, పోక్సో కేసుల్లో ఎలాంటి ప్రాథమిక విచారణ కోసం ఆలస్యం చేయకుండా వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, బాధితులకు సమగ్ర భద్రత, న్యాయ సహాయం, మానసిక సహాయాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. షాబాద్ ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు వ్యవస్థను మరింత బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దాలని పవన్ కళ్యాణ్ తన లేఖ ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## విభాగాధిపతిగా ఆచార్య పీఎస్ఆర్ నియామకం హర్షనీయం.

**ఆచార్య పి ఎస్ ఆర్ ను మనస్ఫూర్తిగా అభినందించిన రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం.**
**కేయూ పాలనలో భాగస్తులు అయినందుకు ఆనందంగా ఉంది.**
**ఆచార్య పి. శ్రీనివాసరావు లాంటి స్వభావం కలిగిన వ్యక్తులు అరుదు.**
**విభాగం పూర్తిస్థాయిలో బలోపేతం చెందుతుంది.**
**మానవీయ భవనాన్ని తీర్చి దిద్దిన ఘనత ఆచార్య పిఎస్ఆర్ దే.**
**స్వయంగా విభాగానికి వచ్చి మనస్ఫూర్తిగా అభినందించిన రిజిస్ట్రార్.**

కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-

ఆచార్యుల వ్యక్తిగత స్వభావం గొప్పదైతే ఉన్నతమైన అధికారులు స్వయంగా అభినందించడానికి ఎలాంటి సంకోచం లేకుండా ముందుకు వచ్చి అభినందించగలరని బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వ పాలన శాస్త్రంలో నూతన విభాగ అధిపతిగా బాధ్యతలు చేపట్టిన ఆచార్య పెద్దమళ్ళ శ్రీనివాసరావును కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి రామచంద్రం స్వయంగా విభాగానికి వచ్చి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేయడం కాకతీయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేకతను సంతరించుకుంది.ఉన్నతమైన హోదాలో ఉన్నప్పటికిని ఆచార్య పిఎస్ఆర్ వ్యక్తిగత స్వభావం ఎంతో విశ్వాసంతో దృఢత్వాన్ని కనపరుస్తుందని భావిస్తున్న నిజాయితీపరులు నూతన విభాగాధిపతికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్న సందర్భంలో కేయూ రిజిస్ట్రార్ ప్రత్యేక అభినందనలు తెలియజేయడం పట్ల ప్రభుత్వ పాలన శాస్త్ర భవనానికి ప్రత్యేకమైన ఆకర్షణ ఏర్పడిందని విభాగ పరిశోధకులు గర్వపడుతున్నారు.ఆచార్య పెదమళ్ళ శ్రీనివాసరావుపై ఉన్న ప్రేమ అభిమానంతోనే విభాగానికి వచ్చి ప్రత్యేకంగా అభినందించానని స్వయంగా రిజిస్ట్రార్ తెలియజేయడం ఒక రకంగా వికలాంగుడైన ఆచార్యునికి రిజిస్ట్రార్ హోదాలో ఎవరికి దక్కలేని గౌరవాన్ని దక్కేలా చేశారని పరిశోధకులు ఆనందపడుతున్నారు.విభాగ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తూ విభాగాన్ని మరింత స్థాయిలో బలోపేతం చేసేలా కృషి చేస్తానని ఆచార్య పెదమళ్ళ శ్రీనివాసరావు ఈ సందర్భంగా తెలియజేశారు.కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ విభాగానికి వచ్చి అభినందించడం పట్ల తన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాలన విభాగాధిపతిగా ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ.

**ఆచార్య పిఎస్ఆర్ ను ప్రత్యేకంగా అభినందించిన ప్రిన్సిపాల్ ఆచార్య తాళ్లపల్లి మనోహర్.**
**పలువురి అధికారుల ప్రశంసలు.**
**అభినందనలు తెలిపిన పరిశోధకులు.**
**ఆటంకాలను అధిగమించడంలో పీఎస్ఆర్ శక్తివంతుడు.**
**అంగవైకల్యాన్ని జయించిన ఆధునిక పరిజ్ఞాని.**

కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-

కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగంలో బుధవారం విభాగధిపతిగా బాధ్యతలు చేపట్టిన ఆచార్య పెద్దమళ్ళ శ్రీనివాసరావు విభాగధిపతి స్థానానికి ఒక్కసారిగా ప్రత్యేకతను తీసుకువచ్చినారని విభాగ పరిశోధకులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.బుధవారం రోజున కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వ పాలన మానవ వనరుల విభాగం నూతన అధిపతిగా ప్రొఫెసర్. పెదమళ్ళ శ్రీనివాసరావు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు మాట్లాడుతూ విభాగం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తన నియామకానికి సహకరించిన అధికారులందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్. తాళ్లపల్లి మనోహర్, డా. ఆకుతోట శ్రీనివాసులు, డా. చిర్ర రాజు,డా. పుల్లా శ్రీనివాస్, డా. గడ్డం కృష్ణయ్య, డా. శాస్త్రి, డా. మామిడి లింగయ్య, డా. చీకటి శ్రీను, డా. సుచరిత పాల్, డా. వెంకన్న, డా.సత్యనారాయణ, డా. వెంకట గోపినాథ్, డా. మోహన్, డా. ప్రవీణ్, డా. సత్యక్క, డా. దేవేంద్ర చారి పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



## హిందీ ఉపాధ్యాయులకు శిక్షణ అందించిన డీఆర్పీలకు ఘన సన్మానం



వరంగల్, 15 జూలై 2026(జై భీమ్ న్యూస్)

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న మూడు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా హిందీ ఉపాధ్యాయులకు శిక్షణ అందించిన జిల్లా రిసోర్స్ పర్సన్లను (డీఆర్పీ) ఘనంగా సన్మానించారు. వరంగల్‌లోని శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హిందీ బోధించే ఉపాధ్యాయులకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం రెండో స్పెల్ బుధవారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా వ్యయప్రయాసలకు ఓర్చి, నిబద్ధతతో ఉపాధ్యాయులకు శిక్షణ అందించిన డీఆర్పీలు గౌస్ పాషా, బోడ వినోద, ముజబుల్ రెహమాన్, మంద రాజులను శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కమలాకర్, ఎండీ ఆఫీసర్, హరిప్రసాద్, షౌకత్ అలీ, అహ్మద్ పాషా, రమేష్‌తో పాటు పలువురు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్పీ గౌస్ పాషా మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా వేగంగా చోటుచేసుకుంటున్న డిజిటల్ మార్పులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత నూతన విధానాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు తమ పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మూడు రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో సమర్థవంతంగా అమలు చేసి, విద్యార్థులకు ఆధునిక బోధనా పద్ధతుల్లో విద్యను అందించాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను, సృజనాత్మకతను, వివిధ నైపుణ్యాలను వెలికితీసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని బోధనలో భాగం చేసుకుంటూ విద్యార్థులను భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేలా తీర్చిదిద్దాలని గౌస్ పాషా పిలుపునిచ్చారు.

## ముద్రగడకు జగన్ నివాళి - పాడెమోసి అభిమానం చాటుకున్న నేత

కాకినాడ,జూలై15(జై భీమ్ న్యూస్): కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం భౌతిక కాయానికి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. కాకినాడ జిల్లా కిర్లంపూడిలో ముద్రగడ కుటుంబ సభ్యులను పరామర్శించిన వైఎస్ జగన్.. వారిని ఓదార్చి, ధైర్యం చెప్పారు. ముద్రగడ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ముద్రగడ అంత్యక్రియల్లో పాల్గొన్న వైఎస్ జగన్.. ఆయన పాడె మోశారు. అంత్యక్రియలు పూర్తయ్యే వరకు వైఎస్ జగన్ కిర్లంపూడిలోనే ఉన్నారు. ముద్రగడ ఇంటి ఆవరణలో అంత్యక్రియలు నిర్వహించారు. అంతకుముందు పశ్చిమవిగోదావరి జిల్లా భీమవరంలో పర్యటించిన వైఎస్ జగన్.. ఆక్వా రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అనంతరం అక్కడ నుంచి హెలికాప్టర్‌లో జగ్గంపేటకు చేరుకున్నారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో కిర్లంపూడి ముద్రగడ నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. కాకినాడ జిల్లా కిర్లంపూడిలో ముద్రగడ పద్మనాభం పార్థివ దేహానికి రాజకీయ ప్రముఖులు, ప్రజలు, అభిమానులు నివాళులు అర్పించారు. అభిమానులు కిర్లంపూడికి పోటెత్తారు. కడసారి ఆయనను చూసేందుకు భారీ

# మాధాపూర్‌లో అర్ధరాత్రి దారుణ హత్య..





### ప్రేమ వేధింపుల వివాదమే కారణమా?

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్ )జూలై15**

ఐటీ హబ్ మాధాపూర్‌లో అర్ధరాత్రి చోటుచేసుకున్న దారుణ హత్య తీవ్ర కలకలం రేపింది. ఇద్దరు యువతులను ప్రేమ పేరుతో వేధిస్తున్నాడనే ఆరోపణల నేపథ్యంలో, యువతుల తండ్రి తన బంధువుతో కలిసి ఓ యువకుడిపై కత్తులు, కర్రలతో దాడి చేసి హత్య చేసిన ఘటన సంచలనంగా మారింది. అనంతరం నిందితులు స్వయంగా పోలీస్ స్టేషన్‌లో లొంగిపోవడం ఈ కేసులో మరో కీలక పరిణామంగా నిలిచింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సీనపల్లి భాస్కర్ (30) మాధాపూర్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో కుక్‌గా పనిచేస్తూ అక్కడే నివాసం ఉంటున్నాడు. బుధవారం అర్ధరాత్రి సుమారు 11:45 గంటల సమయంలో అరుణోదయ కాలనీలోని రామేశ్వరం కేఫే సమీపంలో ఉన్న సమయంలో, నిందితులు అతనిపై కత్తులు, కర్రలతో విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో తలకు, శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర గాయాలు కావడంతో భాస్కర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రాథమిక దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం, భాస్కర్ వరంగల్‌కు చెందిన ఇద్దరు సోదరీమణులను కొంతకాలంగా ప్రేమ పేరుతో వెంబడిస్తూ, ఫోన్ సందేశాల ద్వారా వేధిస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై గతంలో వరంగల్ మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు కాగా, పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాలేదని కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన యువతుల తండ్రి తమ్మెడబోయిన రాజు, భాస్కర్‌కు ఫోన్ చేసి హెచ్చరించినట్లు సమాచారం. అయితే భాస్కర్ వెనక్కి తగ్గకుండా, "దమ్ముంటే హైదరాబాద్‌కు రండి.. చూసుకుందాం" అని సవాల్ విసిరినట్లు పోలీసులు తెలిపారు. దీంతో రాజు తన బావమరిది మారం కుమారస్వామితో కలిసి హైదరాబాద్‌కు చేరుకుని, ముందస్తు ప్రణాళిక ప్రకారం భాస్కర్‌ను అడ్డగించి దాడి చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. హత్య జరిగిన వెంటనే స్థానికులు డయల్-100కు సమాచారం ఇవ్వడంతో మాధాపూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీమ్ సాయంతో ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తరలించారు. ఇదిలా ఉండగా, హత్య అనంతరం నిందితులు తమ్మెడబోయిన రాజు, మారం కుమారస్వామి ఇద్దరూ స్వచ్ఛందంగా మాధాపూర్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయారు. ఈ ఘటనపై పోలీసులు హత్య కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పూర్తి దర్యాప్తు అనంతరం అసలు పరిస్థితులు వెల్లడయ్యే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

# ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై తిరుమలాయపల్లిలో అవగాహన సదస్సు

### కాంగ్రెస్ నాయకులకు గ్రామ కమిటీ ఘన సన్మానం

**రాయపర్తి(జై భీమ్ న్యూస్)**

రాయపర్తి మండలం, తిరుమలాయపల్లి, కేంద్ర ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీఎల్‌ఏలు, బీఎల్‌వోలు పాల్గొన్నారు. సమావేశానికి పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి, కొడకండ్ల కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన సురేష్ నాయక్, అలాగే రాయపర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన ఈదులకంటి రవీందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తిరుమలాయపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ పక్షాన సురేష్ నాయక్, ఈదులకంటి రవీందర్ రెడ్డి గార్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముద్రబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వశపాక ఎల్లయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి, బీఎల్‌ఏ గుడి రామచంద్రారెడ్డి,




వశపాక భిక్షపతి, గ్రామ సీనియర్ నాయకులు జినుగు సోమిరెడ్డి, పారేపల్లి మధుసూదన్ రెడ్డి, భాషబోయిన ఎల్లయ్య, ముద్రబోయిన ముత్తయ్య, రాయపర్తి మండల కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, పేర్లు, చిరునామాలు, ఇతర వివరాల్లో మార్పులు ఉంటే నిర్ణీత గడువులోపు సరిచేసుకోవాలని సూచించారు. ప్రజలు తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేలా ఈ అవగాహన సదస్సు ఉపయోగపడుతుందని వారు తెలిపారు.

# విద్యా హక్కు కోసం చారిత్రక పోరాటం..

### తమిళనాడులో విద్యా విప్లవానికి నాంది పలికిన ఉద్యమం

**చెన్నై(జై భీమ్ న్యూస్)**

స్వాతంత్ర్యం అనంతరం అప్పటి మద్రాస్ రాష్ట్రంలో విద్యా విధానంపై తీవ్ర చర్చకు దారితీసిన పరిణామాలు చోటుచేసుకున్నాయి. అప్పటి ముఖ్యమంత్రి సి. రాజగోపాలాచారి ప్రవేశపెట్టిన వంశపారంపర్య విద్యా పథకం (కుల విద్యా పథకం) ప్రకారం విద్యార్థులు కొంత సమయం పాఠశాలలో చదువుకుని, మిగతా సమయం తమ కుటుంబ వృత్తిని నేర్చుకోవాలనే విధానాన్ని ప్రతిపాదించారు. ఈ విధానాన్ని సామాజిక సంస్కర్త పెరియార్ ఈ.వి. రామస్వామి తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ పథకం సామాజిక అసమానతలను మరింత బలపరుస్తుందని, వెనుకబడిన వర్గాల పిల్లల విద్యా అవకాశాలను పరిమితం చేస్తుందని ఆయన ఆరోపించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున నిరసనలు, ఆందోళనలు జరిగాయి. ప్రజా వ్యతిరేకత పెరగడంతో ఈ విద్యా విధానం రద్దయింది. అనంతరం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కామరాజ్ రాష్ట్రంలో వేలాది కొత్త పాఠశాలలను ఏర్పాటు చేసి, గ్రామీణ మరియు పేద విద్యార్థులకు విద్యను మరింత చేరువ చేశారు. అలాగే పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తృతంగా అమలు చేసి విద్యార్థుల చేరికను గణనీయంగా పెంచారు. ఈ సంస్కరణలు తమిళనాడులో విద్యా రంగానికి కొత్త దిశను చూపడంతో పాటు, పేదలు, వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్య అందుబాటులోకి రావడంలో కీలక పాత్ర పోషించాయని చరిత్రకారులు పేర్కొంటున్నారు. విద్య అందరికీ సమాన హక్కు అనే భావనను బలపరిచిన ఈ పరిణామాలు భారత విద్యా చరిత్రలో ఒక ముఖ్యమైన అధ్యాయంగా నిలిచాయి.



# కర్ర నరసింహారెడ్డి మృతిపై కాంగ్రెస్ నాయకుల సంతాపం

### కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు



**రాయపర్తి,జూలై 15 (జై భీమ్ న్యూస్)**

పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామంలో స్వర్గీయ కర్ర నరసింహారెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో నాయకులు మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ పెద్దలు ముద్రబోయిన వెంకటేశ్వర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వశపాక ఎల్లయ్య, మచ్చ కుమారస్వామి, గుడి రామచంద్రారెడ్డి, జినుగు సోమిరెడ్డి, ముద్రబోయిన ముత్తయ్య, భాషబోయిన ఎల్లయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్కిన్సన్స్ వ్యాధి గుర్తింపుపై పరిశోధన..

### డాక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డికి డాక్టరేట్

**వరంగల్, 15 జూలై 2026(జై భీమ్ న్యూస్)**



కాకతీయ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగ పరిశోధక విద్యార్థి ఎం. వేణుగోపాల్ రెడ్డికి డాక్టరేట్ లభించింది. ఈ మేరకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల ప్రకటించారు. ఎం. వేణుగోపాల్ రెడ్డి "పార్కిన్సన్'స్ డిసిస్ డిటెక్షన్ యూసింగ్ స్పీచ్ సాంపిల్స్ త్రో హైబ్రిడ్ మెషిన్ లెర్నింగ్ మోడల్స్" అనే అంశంపై కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగ ఆచార్యులు ప్రొఫెసర్ ఎం. సదానందం పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. పార్కిన్సన్స్ వ్యాధిని మాటల నమూనాల ఆధారంగా గుర్తించేందుకు హైబ్రిడ్ మెషిన్ లెర్నింగ్ మోడళ్ల వినియోగంపై ఆయన పరిశోధన చేపట్టారు. ప్రస్తుతం కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్న ఎం. వేణుగోపాల్ రెడ్డి డాక్టరేట్ సాధించడం పట్ల విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని వినూత్న పరిశోధనలు చేపట్టి విద్యా, పరిశోధనా రంగాల అభివృద్ధికి విశేష సేవలందించాలని ఆకాంక్షించారు.

# నోయిడాలో ఛార్జింగ్ చేస్తుండగా మంటలు

### వాహనాలకు మంటలు అంటుకుని ఇద్దరు మృతి

**న్యూఢిల్లీ,జూలై15(జై భీమ్ న్యూస్):**

ఛార్జింగ్ చేస్తున్న ఎలక్ట్రిక్ వాహనంలో మంటలు చెలరేగాయి. పక్కనే ఉన్న వాహనాలకు మంటలు వ్యాపించడంతో బిల్డింగ్ అంతా పొగలు కమ్ముకున్నాయి. ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని మంటలు అదుపుచేశారు. ఈ అగ్నిప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. 50 కుటుంబాలకు చెందిన వారిని కాపాడారు. దేశ రాజధాని ఢిల్లీ శివారు ప్రాంతమైన నోయిడాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం సెక్టార్ 66లోని మమురా విలేజ్ ప్రాంతంలోని ఒక బిల్డింగ్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. గ్రౌండ్ ఫ్లోర్‌లోని పార్కింగ్ ఏరియాలో ఎలక్ట్రిక్ వాహనానికి ఛార్జింగ్ పెడుతుండగా మంటలు చెలరేగాయి. పక్కనే ఉన్న పెట్రోల్ వాహనాలకు మంటలు అంటుకోవడంతో వేగంగా వ్యాపించాయి. భవనమంతా మంటలు, దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. ఈ సమాచారం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపు చేయడంతోపాటు పాటు హైడ్రాలిక్ ఎ÷-లాట్‌ఫారమ్‌లు, రెస్క్యూ వాహనాలతో సహాయక చర్యలు చేపట్టారు. బిల్డింగ్ పై అంతస్తుల్లో చిక్కుకున్న సుమారు 50 కుటుంబాలను రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మరోవైపు దట్టమైన పొగలకు ఊపిరి అందక ఇద్దరు వ్యక్తులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని ఆసుపత్రికి తరలించగా మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. ఈ అగ్ని ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భవన యజమానితో పాటు లీజుదారుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బిల్డింగ్ పై అంతస్తుల్లోని కుటుంబాలన్న ÷ర్ సిబ్బంది రక్షించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

జై భీమ్ POWER OF PEOPLE

# భద్రకాళీ ఆలయంలో వైభవంగా శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు

**1008 కలశాలతో అమ్మవారికి సహస్ర కలశాభిషేకం**
**జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు**





**వరంగల్, 15 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ మహానగరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదమంత్రోచ్ఛారణలు, ప్రత్యేక పూజలు, హోమాలు, సహస్ర కలశాభిషేకంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఉదయం 4.30 గంటలకు నిత్యాహ్నిక కార్యక్రమాలు పూర్తి చేసిన అనంతరం అమ్మవారికి ఉత్సవానుజ్ఞ ప్రార్ధన నిర్వహించారు. అనంతరం గణపతి పూజ, పుణ్యాహవాచనం, ఉత్సవ పూర్వాంగవిధులను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. బుధవారం ఉదయం 10 గంటలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నీలిమ దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి మహోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహోత్సవాల్లో భాగంగా అర్చకులు సహస్ర కలశాభిషేకాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా గ్రహమఖం, మూలమంత్ర హోమం, శాంతి హోమం నిర్వహించిన అనంతరం దాదాపు రెండు గంటలపాటు 1008 పవిత్ర కలశాలతో అమ్మవారికి అభిషేకం చేశారు. వేదమంత్రోచ్ఛారణల మధ్య జరిగిన సహస్ర కలశాభిషేకాన్ని తిలకించిన భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం అమ్మవారి షడ్బేరాలలో అమ్మవారి ఎదురుగా ఉన్న బేరాన్ని కాళీమాతగా, మహామండపంలోని బేరాన్ని కామేశ్వరీమాతగా ప్రత్యేకంగా అలంకరించి పూజారాధనలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణల్లో దర్శనమిచ్చిన అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రి 8.30 గంటలకు నీరాజన మంత్రపుష్పాలు, తీర్థప్రసాద వితరణతో తొలి రోజు కార్యక్రమాలు ముగిశాయి. సహస్ర కలశాభిషేకానికి బాసాని విశ్వప్రకాశ్--శోభ దంపతులు, డా. సాయివిక్షిత్--డా. నిహంతి, కావ్యత్, కంచనకుంట్ల సాంబశివరెడ్డి--వినోద దంపతులు, కంచనకుంట్ల శ్రీధర్ రెడ్డి--కీర్తి దంపతులు దాతలుగా వ్యవహరించారు. శాకంభరీ నవరాత్ర తిథిమండల దేవతాయాగానికి కాకిరాల నరసింహారావు--ఇందిర దంపతులు, డా. సంతోష్ శ్రీకాంత్--డా. రిదిమ దంపతులు, కౌటిల్య, డా. పోతాని రాజేశ్వరప్రసాద్--డా. లలితాదేవి దంపతులు దాతలుగా వ్యవహరించారు. ఈ మహోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో పలువురు వ్యాపార ప్రముఖులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో పాటు వందలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## భారత వైమానిక దళంలో నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఎయిర్‌మెన్ (మెడికల్ అసిస్టెంట్), అగ్నివీర్‌వాయు పోస్టుల భర్తీకి జులై 26 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు అవకాశం**
**అర్హులైన యువత సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి**



**హన్మకొండ, 15 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

భారత వైమానిక దళంలో చేరి దేశానికి సేవలందించాలని ఆకాంక్షించే యువతకు మంచి అవకాశం లభించింది. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో ఎయిర్‌మెన్ (మెడికల్ అసిస్టెంట్), అగ్నివీర్‌వాయు (కంబాటెంట్) నియామకాల కోసం ఇంటేక్ 02/2027కు సంబంధించి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన యువత భారత వైమానిక దళంలో సేవలందించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. నియామకాలకు సంబంధించిన ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ జూలై 6, 2026 ఉదయం 11 గంటలకు ప్రారంభమైందని, జూలై 26, 2026 రాత్రి 11 గంటల వరకు దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. అభ్యర్థులు భారత వైమానిక దళం సూచించిన అధికారిక నియామక వెబ్‌సైట్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునే ముందు అధికారిక నోటిఫికేషన్‌ను పూర్తిగా పరిశీలించి విద్యార్హతలు, వయోపరిమితి, ఎంపిక విధానం, శారీరక, వైద్య ప్రమాణాలు తదితర అర్హతలను నిర్ధారించుకోవాలని తెలిపారు. అగ్నిపథ్ పథకం కింద అగ్నివీర్‌వాయుగా ఎంపికైన అభ్యర్థులు నాలుగు సంవత్సరాల పాటు భారత వైమానిక దళంలో సేవలందిస్తారని పేర్కొన్నారు. నాలుగేళ్ల సేవాకాలం అనంతరం అమల్లో ఉన్న నిబంధనలు, ప్రతిభ మరియు సంస్థాగత అవసరాల ఆధారంగా అర్హులైన వారిలో గరిష్ఠంగా 25 శాతం మందికి రెగ్యులర్ కేడర్‌లో చేరేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసి, నియామక నిబంధనల ప్రకారం తాత్కాలిక అడ్మిట్ కార్డు పొందిన అభ్యర్థులు మాత్రమే తదుపరి ఎంపిక ప్రక్రియకు హాజరయ్యేందుకు అర్హులవుతారని తెలిపారు. అందువల్ల అభ్యర్థులు చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. హనుమకొండ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భారత వైమానిక దళంలో చేరి దేశసేవలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి పిలుపునిచ్చారు.

## ఎస్ఐఆర్ నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. సత్యశారద

**బీఎల్ఓల పనితీరు, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌పై ఆరా**




**వరంగల్, 15 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా బుధవారం వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని తిమ్మాపూర్ (హవేలీ), ఏనుమాములలోని బాలాజీ నగర్, గుండ్ల సింగారం, బెస్తం చెరువు ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, ఓటర్ల వివరాల నమోదు, సేకరించిన సమాచారాన్ని డిజిటలైజేషన్ చేస్తున్న విధానాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా ఓటర్ల నుంచి సేకరించిన వివరాలను ఏ విధంగా డిజిటలైజేషన్ చేస్తున్నారనే అంశంపై బీఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, ఓటర్ల వివరాల పరిశీలనలో అనుసరిస్తున్న విధానం, ఎన్యుమరేషన్ ప్రక్రియ పురోగతి తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత గడువులోగా ఓటర్ల వివరాల పరిశీలన, ఎన్యుమరేషన్, డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ అత్యంత బాధ్యతతో నిర్వహించాల్సిన కార్యక్రమమని, ఇందులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని సూచించారు. ప్రతి ఇంటిని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ఓటర్ల వివరాలను సక్రమంగా నమోదు చేయడంతో పాటు సంబంధిత ఓటరు స్లిప్‌ల డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని బీఎల్ఓలను ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ప్రతి ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగా సాగాలని కలెక్టర్ పేర్కొన్నారు. బీఎల్ఓల పనితీరును సంబంధిత పర్యవేక్షణ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్డీవో సుమ, ఆర్డీవో కార్యాలయ ఏవో ఫణికుమార్, హసన్‌పర్తి తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ రజిని తదితర అధికారులు జిల్లా కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

## వరంగల్ గ్రేటర్ ప్రెస్ క్లబ్‌కు ఎన్నికలు నిర్వహించాలి

**అక్రమాల ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి క్లబ్‌ను ప్రక్షాళన చేయాలి**
**అర్హులైన జర్నలిస్టులందరికీ వివక్ష లేకుండా సభ్యత్వం కల్పించాలి**
**హన్మకొండ జిల్లా కలెక్టర్‌కు డబ్ల్యూజెఐ నాయకుల వినతి**



**హన్మకొండ, 15 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ గ్రేటర్ ప్రెస్ క్లబ్‌కు తక్షణమే ఎన్నికలు నిర్వహించి, క్లబ్ కార్యకలాపాల్లో చోటుచేసుకున్నట్లు ఆరోపిస్తున్న అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజెఐ) నాయకులు డిమాండ్ చేశారు. ప్రెస్ క్లబ్ నిర్వహణను ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ హన్మకొండ జిల్లా కలెక్టర్‌కు మెమోరాండం అందజేశారు. ప్రస్తుత ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నికై మూడున్నరేళ్లు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్కసారి కూడా జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించలేదని డబ్ల్యూజెఐ నాయకులు ఆరోపించారు. ప్రెస్ క్లబ్ నిబంధనలు, బైలా ప్రకారం నిర్ణీత కాలవ్యవధిలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ వాటిని నిర్వహించకుండా ప్రస్తుత కమిటీ కొనసాగుతోందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తక్షణమే ఎన్నికల ప్రక్రియ చేపట్టి, ప్రజాస్వామ్య పద్ధతిలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రెస్ క్లబ్ సభ్యత్వాల విషయంలోనూ వివక్ష కొనసాగుతోందని డబ్ల్యూజెఐ నాయకులు ఆరోపించారు. అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఎలాంటి పక్షపాతం, వివక్ష లేకుండా సభ్యత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. సభ్యత్వాల మంజూరులో పారదర్శక విధానాన్ని అమలు చేయడంతో పాటు అర్హులైన జర్నలిస్టులందరికీ సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా ఇప్పటివరకు ప్రెస్ క్లబ్‌లో జరిగిన ఆర్థిక లావాదేవీలు, నిర్వహణకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం ద్వారా సమగ్ర విచారణ జరిపించాలని కలెక్టర్‌ను కోరారు. విచారణ ద్వారా వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చి, అవసరమైన చర్యలు చేపట్టి ప్రెస్ క్లబ్‌ను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు వేదికగా ఉండాల్సిన ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందని డబ్ల్యూజెఐ నాయకులు పేర్కొన్నారు. జర్నలిస్టులందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఎన్నికల నిర్వహణకు వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజెఐ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రహ్మణ్యేశ్వరరావు (ఎన్.ఎస్.రావు), జిల్లా నాయకులు సిరికొండ భాస్కర్, నంబూద్రిపాద్, గుంటి విద్యాసాగర్, ఎండీ షంసుద్దీన్, రమేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

**ఎంపిక చేసిన గ్రామాల్లో నెలాఖరులోగా క్షేత్రస్థాయి సర్వే, పేపర్‌వర్క్ పూర్తి చేయాలి**
**అవసరమైతే అదనపు సిబ్బందిని వినియోగించి పనులు వేగవంతం చేయాలి**
**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి ఆదేశాలు**



**హన్మకొండ, 15 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లాలో భూముల రీ సర్వేకు ఎంపిక చేసిన గ్రామాల్లో సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేసి, ఈ నెలాఖరులోగా క్షేత్రస్థాయి సర్వేతో పాటు సంబంధిత పేపర్‌వర్క్‌ను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి ప్రభుత్వ సర్వేయర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఎంపిక చేసిన గ్రామాల్లో కొనసాగుతున్న భూముల రీ సర్వే పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. భూముల కొలతల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నూర్ సింగ్‌తో పాటు ప్రభుత్వ సర్వేయర్లతో గ్రామాలవారీగా సర్వే పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, పెండింగ్ పనులు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను నిర్దేశించిన గడువులోగా పూర్తిచేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని వినియోగించుకుని పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో నిర్వహించిన సర్వేకు సంబంధించిన వివరాలు, నివేదికలు, ఇతర పత్రాలను ఎప్పటికప్పుడు సిద్ధం చేసి సకాలంలో సమర్పించాలని సర్వే బృందాలను ఆదేశించారు. రీ సర్వే ప్రక్రియలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా పక్కా కార్యాచరణతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ప్రతిరోజూ ఉదయాన్నే సర్వే బృందాలు సంబంధిత గ్రామాలకు చేరుకుని క్షేత్రస్థాయి పనులను ప్రారంభించాలని ఆదేశించారు. రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో భూముల రీ సర్వేను విజయవంతంగా నిర్వహించేందుకు రైతులు, భూ యజమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. సర్వే సమయంలో తలెత్తే సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయి సర్వేతో పాటు దానికి సంబంధించిన పేపర్‌వర్క్ కూడా సమాంతరంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎంపిక చేసిన గ్రామాల్లో రీ సర్వే పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, నిర్ణయించిన గడువులోగా మొత్తం ప్రక్రియను పూర్తి చేసేందుకు సర్వే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ ఎన్. రవి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, భూముల కొలతల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నూర్ సింగ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు సారంగపాణి, రాజనర్సయ్య, ప్రభుత్వ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏసిబికి చిక్కిన గ్రౌండ్ వాటర్ అధికారి

**సూర్యపేట,జూలై15(జై భీమ్ న్యూస్):**

సూర్యపేట జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి మెగావత్ బాలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఆయనతో పాటు డాటా ఎంట్రీ ఆపరేటర్ కోసనోజు వెంకటేశ్వర్లును రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బోర్‌వెల్ డ్రిలింగ్‌కు అనుమతితో పాటు తదుపరి ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కోరుతూ ఫిర్యాదుదారుడు అధికారులను సంప్రదించాడు. డాటా ఎంట్రీ ఆపరేటర్ మధ్యవర్తిగా గ్రౌండ్ వాటర్ అధికారి బుధవారం రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారని ఏసీబీ అధికారులు వివరించారు.

# పోలీస్ కంట్రోల్ రూం, కమాండ్ కంట్రోల్‌ను పరిశీలించిన సీపీ ఎన్. శ్వేత

**అత్యవసర సేవలపై ప్రత్యేక దృష్టి.. సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశం**

**ఆధునిక సాంకేతికతతో నేరాల నియంత్రణ, ట్రాఫిక్ పర్యవేక్షణ మరింత పటిష్టం చేయాలి**



**వరంగల్, 15 జూలై 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు అత్యవసర పోలీస్ సేవలను మరింత వేగవంతంగా అందించేందుకు పోలీస్ కంట్రోల్ రూం, కమాండ్ కంట్రోల్ వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లోని పోలీస్ కంట్రోల్ రూం, కమాండ్ కంట్రోల్ రూంను సంబంధిత అధికారులతో కలిసి పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూం నిర్వహణ, సిబ్బంది పనితీరు, ప్రజల నుంచి వచ్చే అత్యవసర కాల్స్‌ను స్వీకరించే విధానం, వాటిపై సంబంధిత పోలీస్ విభాగాలు స్పందిస్తున్న తీరు తదితర అంశాలను సమీక్షించారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ద్వారా జరుగుతున్న పర్యవేక్షణను పరిశీలించిన సీపీ, కీలక ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, ట్రాఫిక్ పరిస్థితులపై నిరంతరం నిఘా కొనసాగించాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద ఘటన లేదా అత్యవసర పరిస్థితి గుర్తించిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్, పెట్రోలింగ్ సిబ్బందిని అప్రమత్తం చేసి వేగంగా స్పందించేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి అత్యవసర సమాచారాన్ని అత్యంత బాధ్యతతో స్వీకరించాలని, కంట్రోల్ రూం సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ అవసరమైన సమాచారాన్ని క్షేత్రస్థాయి పోలీస్ సిబ్బందికి తక్షణమే చేరవేయాలని సీపీ సూచించారు. అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన వేగం ప్రజల భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా కమాండ్ కంట్రోల్ రూంలో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. నేరాల నియంత్రణ, నేరస్తుల కదలికల గుర్తింపు, ట్రాఫిక్ పర్యవేక్షణ, శాంతిభద్రతల నిర్వహణతో పాటు ముఖ్యమైన ఘటనల సమయంలో వివిధ పోలీస్ విభాగాల మధ్య సమన్వయాన్ని మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు. సాంకేతిక వ్యవస్థల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల భద్రతకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేస్తూ పోలీసింగ్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పరిశీలనలో పోలీస్ కమిషనర్ వెంట అదనపు డీసీపీలు ప్రభాకర్ రావు, శ్రీనివాస్, ఏసీపీ జితేందర్ రెడ్డి, ఆర్ఐ సతీష్, క్లూస్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, ఎస్ఐ రోహిత్, ఆర్ఎస్ఐ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారులకు కృత్రిమ మేధ వినియోగంపై సామర్థ్యాభివృద్ధి శిక్షణ

**ఏఐతో పరిపాలనా పనుల్లో వేగం, సామర్థ్యం పెంపు: జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**

**వరంగల్, 15 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వ కార్యాలయాల్లో పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు రోజువారీ విధులను మరింత వేగంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ (టి–ఫైబర్) ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో "ఏఐ ఫర్ అడ్మినిస్ట్రేటివ్ ఎఫిషియేన్సీ" అంశంపై ప్రభుత్వ అధికారులు, సాంకేతిక సిబ్బందికి ఒకరోజు సామర్థ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రభుత్వ అధికారులు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రోజువారీగా నిర్వహించే సాధారణ పనుల్లో కృత్రిమ మేధస్సు ఆధారిత సాధనాలను సరైన పద్ధతిలో వినియోగిస్తే సమయం ఆదా కావడంతో పాటు పనుల్లో వేగం, నాణ్యత, సామర్థ్యం పెరుగుతాయని తెలిపారు. అధికారిక లేఖలు, నివేదికలు, కార్యాలయ నోట్స్ తయారీ, సమావేశాల మినిట్స్ రూపొందించడం, పెద్ద పత్రాలను సంక్షిప్తీకరించడం, సమాచారాన్ని విశ్లేషించడం వంటి పనుల్లో ఏఐ సాధనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. కార్యాలయాల్లో ఫైళ్ల పరిశీలన, అవసరమైన సమాచారాన్ని త్వరగా సిద్ధం చేసుకోవడం వంటి ప్రక్రియల్లో సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా ఫైళ్ల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసే అవకాశం ఉంటుందన్నారు. అయితే, ఏఐ ద్వారా లభించే సమాచారాన్ని అధికారులు యథాతథంగా స్వీకరించకుండా సంబంధిత అధికారిక రికార్డులు, ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలతో ధృవీకరించుకోవడం అవసరమని సూచించారు. సాంకేతికతను బాధ్యతాయుతంగా, సరైన పద్ధతిలో ఉపయోగించినప్పుడే ఆశించిన ప్రయోజనాలు పొందగలమని కలెక్టర్ పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమంలో చాట్‌జీపీటీ (చాట్ జీపీటీ), గూగుల్ నోట్‌బుక్ ఎల్ఎమ్ (గూగుల్ నోటుబుక్ ఎల్ఎం), క్లాడ్ సహా మొత్తం 15 అధునాతన ఏఐ ఆధారిత ఉత్పాదకత సాధనాల వినియోగంపై అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ముఖ్యంగా అధికారిక లేఖల తయారీ, సమావేశాల మినిట్స్ రూపొందించడం, వివిధ పత్రాలు, నివేదికలను సంక్షిప్తీకరించడం, ఆంగ్లం నుంచి తెలుగులోకి అనువదించడం, వచన రూపంలోని సమాచారాన్ని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు, వర్డ్ పత్రాలుగా మార్చడం, సమాచార సేకరణ, పరిశోధన, డేటా విశ్లేషణ తదితర అంశాలపై ప్రత్యక్ష శిక్షణ అందించారు. అదేవిధంగా ఇమెయిల్ నిర్వహణ, ఎక్సెల్‌లో డేటా విశ్లేషణ, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల రూపకల్పనతో పాటు రోజువారీ కార్యాలయ పనులను మరింత సులభతరం చేసేందుకు ఏఐ సాధనాలను ఏ విధంగా ఉపయోగించవచ్చో నిపుణులు వివరించారు. వివిధ శాఖల అవసరాలకు అనుగుణంగా సరైన సూచనలు (ప్రాంప్ట్స్) ఇవ్వడం ద్వారా ఏఐ నుంచి మెరుగైన ఫలితాలను పొందే విధానాన్ని కూడా వివరించారు. శిక్షకులు వాసుదేవన్ నటరాజన్, రాహుల్, ధీరజ్‌లు ఏఐ ఆధారిత సాధనాల వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా పరిపాలనా వ్యవస్థలో ఏఐ సాంకేతికతను ఉపయోగించగల వివిధ అవకాశాలు, వాటి ప్రయోజనాలను వివరించారు. అధికారులు స్వయంగా ఏఐ సాధనాలను ఉపయోగించేలా హ్యాండ్స్–ఆన్ డెమాన్‌స్ట్రేషన్ల ద్వారా శిక్షణ అందించారు. ప్రభుత్వ అధికారులు తమ రోజువారీ విధుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఏఐ సాధనాల వినియోగంతో సమయాన్ని ఆదా చేయడంతో పాటు ప్రజలకు సంబంధించిన పనులు, ఫైళ్ల పరిష్కారం, నివేదికల తయారీ వంటి ప్రక్రియలను మరింత వేగవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గణేష్, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయా కార్యాలయాల సాంకేతిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ముంబై ఆస్పత్రి నుంచి పవన్ డిశ్చార్జ

**డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపిన అన్నా లెజినోవా**

**ముంబై,జూలై15(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముంబైలోని కోకిలాబెన్ ఆసుపత్రి నుంచి శస్త్రచికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. గత కొంతకాలంగా కుడి భుజం నొప్పితో బాధపడుతున్న ఆయనకు వైద్యులు విజయవంతంగా సర్జరీ పూర్తి చేయడంతో, క్షేమంగా ఇంటికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ భార్య అన్నా లెజినోవా సోషల్ మీడియా వేదికగా షేర్ చేసిన ఒక భావోద్వేగ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట విపరీతంగా వైరల్ అవుతోంది. ఎట్టకేలకు ఆసుపత్రి నుంచి తనకు డిశ్చార్జ్ లభించిందని, తమ హృదయాలు కృతజ్ఞతతో నిండిపోయాయని అన్నా లెజినోవా పేర్కొన్నారు. తన భర్త ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఎంతో నైపుణ్యం, బాధ్యతతో ఈ సర్జరీని విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందానికి ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆయన సురక్షితమైన చేతుల్లో ఉన్నారనే నమ్మకం తమ కుటుంబానికి ఎంతో విలువైన ప్రశాంతతను ఇచ్చిందని చెబుతూ.. చికిత్స అందించిన డాక్టర్లకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. కేవలం వైద్య నైపుణ్యానికే కాకుండా, ఈ కష్ట సమయంలో వారు చూపించిన దయ, అంకితభావం మరియు మానవత్వానికి తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ఆమె ఆవేదనతో కూడిన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇక పవన్ కళ్యాణ్ సర్జరీ విషయానికి వస్తే, ఆయన గత 2016 నుంచి భుజం నొప్పితో బాధపడుతున్నారు. ప్రజా క్షేత్రంలో నిరంతర పర్యటనలు, వారాహి యాత్రలు మరియు ఎన్నికల ప్రచారాల సమయంలో అభిమానులు ఆయన్ని లాగడం వల్ల కుడి భుజంలోని రొటేటర్ కఫ్ కండరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీనికి తోడు చిన్న ఫ్రాక్చర్ కూడా ఉండటంతో ప్రముఖ క్రీడా వైద్య నిపుణుడు డాక్టర్ దిన్షా పార్థీవాలా నేతృత్వంలోని బృందం సుమారు మూడున్నర గంటల పాటు శస్త్రచికిత్స నిర్వహించింది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ కోలుకుంటుండగా, వైద్యులు ఆయనకు 3 వారాల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని, నిరంతర పర్యవేక్షణలో ఉండాలని సూచించారు. దీంతో జనసైనికులు, అభిమానులు ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

# మైనర్ బాలికపై అత్యాచరం కేసు

**ఐదుగురికి జీవిత ఖైదు విధించిన కోర్టు**

**జగిత్యాల,జూలై15(జై భీమ్ న్యూస్):ఐ**

జిల్లాలోని మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2020లో మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం కేసులో ఐదుగురికి జీవిత ఖైదు శిక్ష పడిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు. నిందితులు లోకిని రాజేష్, దారంగుల సాయి కుమార్, మొగిలిపాక అనిల్ కుమార్, కుంచెపు శివ, కుంచెపు వెంకటేష్ ఈ ఐదుగురు కలిసి గ్యాంగ్ రేప్ చేసిన ఘటనలో నిందితులపై ఐపీసీ చట్టం కింద మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యిందని వివరించారు. డీఎస్పీలు గౌస్ బాబా, రవీంద్ర రెడ్డి కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి, నిందితుల పై పటిష్టమైన ఆధారాలతో ఛార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేశారని తెలిపారు. విచారణ సందర్భంగా ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణారావు సమర్థవంతంగా వాదనలు వినిపించగా, కోర్టు డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టారని తెలిపారు. కేసులోని ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి రత్న పద్మావతి నిందితులను దోషులుగా తేల్చి జీవిత ఖైదు తో పాటు , ఒక్కొక్కరికి రూ 20వేల జరిమానా విధించారని పేర్కొన్నారు. మైనర్ బాలికకు రూ. 12 లక్షలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారని వెల్లడించారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మహిళలు , విద్యార్థినులు తమపై జరిగే వేధింపులు, అన్యాయాల గురించి నిర్భయంగా ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ప్రజారాజధానిగా అమరావతి అభివృద్ధి

**ఆర్థికాభివృద్ధికి కేంద్ర బిందువుగా నిలిచేలా నగరం**

**సింగపూర్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమీక్ష**




అమరావతి,జూలై15(జై భీమ్ న్యూస్): రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు వచ్చి నివసించేలా రాజధాని అమరావతి ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ప్లాన్ ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ఆర్థికాభివృద్ధికి కేంద్ర బిందువుగా నిలిచే ప్రపంచ స్థాయి నగరంగా.. అమరావతి?2.0 ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ఎ÷–లాన్, రెండో విడత.. ల్యాండ్ పూలింగ్ స్కీమ్ –2 రూపకల్పన పనుల పురోగతిపై అధికారులు, సింగపూర్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సింగపూర్ ప్రతినిధులు ప్రాజెక్టు పరిధి, అమలు ప్రణాళిక, దశలవారీ కార్యాచరణను ముఖ్యమంత్రికి వివరించారు. ఏరియా ప్లాన్, మౌలిక వసతుల ప్రణాళిక, పెట్టుబడి నమూనా వంటి అంశాలను ప్రాజెక్టులో భాగం చేస్తున్నట్టు తెలిపారు. ఉద్యోగాలు కల్పించేలా అమరావతి ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లతో అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా నిర్మిస్తున్నామని? ఎల్‌నినోతో సమస్య తలెత్తినా? పట్టిసీమ ద్వారా గోదావరి జలాలు కృష్ణా నదికి తీసుకురావడంతో రాజధాని ప్రాంతం జల వనరులతో కళకళలాడుతోందని చెప్పారు. అమరావతిని ఆర్థికంగా బలోపేతం చేసేలా క్రియేటివ్ సిటీ నిర్మాణం చేయాల్సి ఉందన్నారు. గ్లోబల్ బెంచ్ మార్కింగ్ చేరుకోవడం, అత్యధిక తలసరి ఆదాయం సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు వివరించారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ బిల్డింగ్ విధానంతో పర్యావరణ అనుకూల విధానాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు? ఈ సమీక్షకు మంత్రి పి.నారాయణ, పురపాలక, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శులు సురేశ్ కుమార్, పీయూష్ కుమార్ సహా ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# కెసిఆర్‌ది ఫామ్‌హౌజ్ పాలన

## కెటిఆర్ విమర్శలపై మండిపడ్డ పొంగులేటి

**హైదరాబాద్,జూలై15(జై భీమ్ న్యూస్):**

ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. కేసీఆర్ పదేళ్ల పాలనను 'ఫాంహౌస్ పాలన'గా ఆయన అభివర్ణించారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని వినియోగించు కోకుండా ఫాంహౌస్‌కే ఆయన పరిమితమయ్యారని విమర్శించారు. ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేసి పలు రంగాల్లో వైఫల్యాలకు కారణమయ్యారని పొంగులేటి ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లోకి వెళ్లి పాలన అందిస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రజల కోసం పనిచేసే నాయకత్వంతోనే సుపరిపాలన సాధ్యమవుతుందని పొంగులేటి పేర్కొన్నారు.

# డీలిమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు: సుప్రియ

**హైదరాబాద్,జూలై15(జై భీమ్ న్యూస్):**

డీలిమిటేషన్ బిల్లుపై తమ పార్టీ ఎలాంటి అధికారిక నిర్ణయం తీసుకోలేదని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్‌పవార్ వర్గం) వర్కింగ్ ప్రెసిడెంట్ సుప్రియా సూలే స్పష్టంచేశారు. దీనిపై జరుగుతున్న ప్రచారం 'టీకప్పులో తుపాను' లాంటిదేనని పేర్కొన్నారు. ఎన్డీయే కూటమికి తాము మద్దతు ఇవ్వనున్నట్లు వస్తున్న వార్తలను కొట్టిపారేశారు. ఓ జర్నలిస్టు స్నేహితుడితో తన వాట్సప్‌లో జరిగిన వ్యక్తిగత సంభాషణను పార్టీ అధికారిక అభిప్రాయంగా ప్రచారం చేయడం సరికాదని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని.. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకూడదని పార్టీ భావిస్తోందని ఆమె తెలిపారు. అన్ని రాష్టాల్లో్ర లోక్‌సభ సీట్లను 50 శాతం పెంచి, దానిని ఎలా అమలు చేస్తారో అధికారికంగా వెల్లడిస్తే, నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు మద్దతు ఇచ్చే విషయాన్ని తమ పార్టీ పరిశీలిస్తుందని చెప్పారు. బిల్లును చూడకుండానే స్పందించడం సరికాదని అన్నారు.

# సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బోనాలు పండుగ

**తెలంగాణ ఆత్మను ఆవిష్కరించే మహోత్సవం 'ఆషాడ బోనాలు**

**అమ్మవార్ల కరుణాకటాక్షాలతో రాష్ట్రంలో వర్షాభావం తొలగాలి**

**బోనాల పండువగా నిర్వహించేందుకు రూ. 20 కోట్లు కేటాయింపు**

**16న గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం**

**రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండా సురేఖ**

**హైదరాబాద్,జూలై15(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ ఆత్మను, సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబించే ఆషాడ బోనాల ఉత్సవాలు తెలంగాణకు ప్రత్యేకమైన శక్తి ఆరాధనా పండుగ అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. ఆషాడ బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు మంత్రి కొండా సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల జీవన విధానం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగ కేవలం ఒక ఉత్సవం కాదు, తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే సాంస్కృతిక మహోత్సవం అని మంత్రి సురేఖ అన్నారు. జూలై 16 నుంచి ప్రారంభమయ్యే బోనాల ఉత్సవాలను దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లోని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న సుమారు 3వేలకు పైగా దేవాలయాల్లో అట్టహాసంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని మంత్రి సురేఖ తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలు తెలంగాణ గంగా-జమున సంస్కృతికి ప్రతీకగా నిలుస్తాయని, లౌకిక స్ఫూర్తిని చాటుతాయని మంత్రి పేర్కొన్నారు. ఆషాఢ బోనాల ఉత్సవాలు గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారికి తొలి బోనం సమర్పణతో ప్రారంభమై, ఆగష్టు 13 న హరిబౌలిలోని అక్కన్న మాదన్న మహంకాళి దేవాలయంలోని అమ్మవారికి బోనాల సమర్పణ అనంతరం ఘటాల నిమజ్జనంతో ముగుస్తాయని మంత్రి సురేఖ తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాదిగా భక్తులు బోనాల ఉత్సవాల్లో పాల్గొనే పరిస్థితుల నేపథ్యంలో, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు ఈ యేడాది బోనాల ఉత్సవాల నిర్వహణకు రూ. 20 కోట్లు కేటాయించడం పై మంత్రి సురేఖ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవార్ల దయతో ఈ యేడాది వర్షాభావ పరిస్థితులు తొలగిపోయి, సమృద్ధిగా పంటలు పండేలా పరిస్థితులు నెలకొనాలని మంత్రి ఆకాంక్షించారు. భక్తులు సంతోషంగా అమ్మవార్లను దర్శించుకుని, బోనాలు సమర్పించి, తిరిగి సంతోషంగా ఇండ్లకు చేరుకునేలా అన్ని శాఖలు ఏర్పాట్లను పూర్తిచేసినట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# పవర్ ప్లాంట్ ఎంప్లాయిస్ నిరసన

**కరీంనగర్,జూలై15(జై భీమ్ న్యూస్):**

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లోని కోల్, యాష్ హ్యాండ్లింగ్ విభాగాల నిర్వహణను ప్రైవేట్ కు కట్టబెట్టే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ పవర్ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ ఉద్యోగులు నిరసన తెలిపారు. నల్ల బ్యాడ్జీలు ధరించి కరీంనగర్ సర్కిల్ కార్యాలయం ముందు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గత కొద్ది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్న మేనేజ్ మెంట్ మొండి వైఖరితో వ్యవహరిస్తూ టెండర్లను రద్దు చేయడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గోదావరి జలాలల వృధాను అరికట్టరెందుకు మోటర్లు ఆన్ చేస్తే నీటిని సద్వినియోగం చేసుకోవచ్చు

**ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు విమర్శలు**

**ఖమ్మం,జూలై15(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, తెలంగాణ ప్రయోజనాలను పక్కనపెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రాకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన 'సర్' ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం జూలూరుపాడు మండల కేంద్రంలోని ఏవీఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ బిఎల్ఏల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేయడంతో పాటు ప్రభుత్వ వైఫల్యాలను తీవ్రంగా ఎండగట్టారు. గోదావరి జలాలు వృథాగా సముద్రం పాలవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం మోటార్లు ఆన్ చేయడం లేదని ఆయన ఆరోపించారు. కన్నెపల్లి, దేవాదుల పంప్ హౌస్ లలో నీటిమట్టం పుష్కలంగా ఉన్నప్పటికీ పంపింగ్ చేయడం లేదన్నారు. కానీ, ఆంధ్రా బోర్డర్ కు నీళ్లు ఇచ్చేందుకు మాత్రం జూలూరుపాడు నుంచి ఏన్కూర్ మండలంలోని సాగర్ కాల్వ వరకు కాలువ తవ్వి సత్తుపల్లి వైపు నీటిని తరలించేందుకు ఆగమేఘాల మీద కాలువలు తవ్వుతున్నారని మండిపడ్డారు. తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం, సీతారామ లాంటి ప్రాజెక్టులను నిర్మిస్తే.. కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ప్రస్తుత ప్రభుత్వం వాటిని ఉద్దేశపూర్వకంగా నిరుపయోగంగా మారుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల హామీలను గాలికొదిలేసిందని, నిధులు లేవని సాకులు చెబుతూ కాలయాపన చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులతో కరువు ఛాయలు అలుముకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, సలహాలు ఇస్తే స్వీకరించకపోగా పచ్చి బూతులు మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు సాగు కోసం నానా అవస్థలు పడుతున్నారని, కనీసం యూరియా కూడా దొరకని పరిస్థితి దాపురించిందన్నారు. పండించిన ధాన్యం కొనుగోలు చేయకుండా రైతుల కళ్లల్లో మట్టి కొడుతున్న ఈ దుర్మార్గపు పాలనపై ప్రజలు, రైతులు ఏకమై నిలదీయాలని పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా వంద శాతం ఓట్ల నమోదు ప్రక్రియను విజయవంతం చేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కదలాలని ఎమ్మెల్సీ పిలుపునిచ్చారు. పార్టీకి మూలస్తంభాలైన బీఎల్ఏలు రాబోయే వారం రోజుల పాటు సైనికుల్లా శ్రమించాలన్నారు. ప్రతి బిఎల్ఏ స్వయంగా గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి, అర్హులైన వారందరితో ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేయించి, వాటిని బూత్ లెవెల్ అధికారులకు అందజేసే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ఒకవేళ ఎవరికైనా ఫారాలు అందకపోతే వెంటనే సంబంధిత బీఎల్ఓలను సంప్రదించి సకాలంలో సమర్పించేలా చొరవ చూపాలని స్పష్టం చేశారు. అప్పటికే ఖమ్మం జిల్లాలో 65 నుంచి 75 శాతం ఓట్ల నమోదు ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన పనిని ఈ నెల 24వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండల స్థాయి ప్రజాప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మేడిగడ్డపై కేంద్రం తీరు దారుణం

**ఎన్‌డిఎస్‌ఎ రిపోర్టుపై మండిపాటు**

**పోలవరం విషయంలో ఒకలా..ఇక్కడ మరోలా**

**రాష్ట్ర ఇంజనీర్ల నివేదికను బహిర్గతం చేయాలి**

**సిసిఐని తెరిపించాలని కేంద్ర మంత్రికి వినతి**

**ఢిల్లీలో మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

**న్యూఢిల్లీ,జూలై15(జై భీమ్ న్యూస్):**

గతంలో పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతింటే.. ఎన్డీఎస్ఏ పట్టించుకోలేదు. మేడిగడ్డ పిల్లర్ కుంగితే మాత్రం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని కేంద్రం తీరుపై కెటిఆర్ మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజీపై నివేదిక ఇచ్చింది ఎన్డీఎస్ఏ కాదు.. ఎన్డీఏ అన్నారు. దిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిగడ్డ విషయంలో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) తీరుపై కేటీఆర్ విమర్శలు చేశారు. తెలంగాణలో కోటి ఎకరాలకు పైగా నిషేధిత జాబితాలో చేర్చారు. రెవెన్యూ మంత్రి 30 శాతం వసూళ్లు చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలకు చేస్తున్న పనులకు పొంతన లేదు. కాళేశ్వరంపై ఆయన పగబట్టి వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ఇంజినీర్లు ఇచ్చిన నివేదికను బయటపెట్టాలని కెటిఆర్ ఢిల్లీలో మీడియాతో అన్నారు. గత రెండేళ్లలో కేసీఆర్ ఏ ఒక్కరి పేరు పెట్టి విమర్శలు చేయలేదు. రేవంత్‌కు మాత్రం.. కేసీఆర్ పేరు తలవని రోజు లేదు. రెండు రోజులు దిల్లీలోనే ఉన్న సీఎం.. ఎన్డీఎస్ఏ అధికారులను ఎందుకు కలవలేదన్నారు. ఎన్డీఎస్ఏ ప్రాథమిక నివేదికకు.. తుది నివేదికకు చాలా వ్యత్యాసం ఉంది. మేడిగడ్డపై చూపిన శ్రద్ధ.. మిగతా రాష్ట్రాలపై ఎందుకు చూపలేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ పనితీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. ఎల్‌నినో పరిస్థితుల్లోనూ నీటి సమస్య రాకుండా ఆ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ క్లిష్ట సమయంలోనూ పట్టిసీమ నుంచి నీటిని ఎత్తిపోస్తూ రైతుల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేస్తోందని చెప్పారు. ఈ విషయంలో ఆ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత.. తెలంగాణ ప్రభుత్వం ఇవ్వట్లేదన్నారు. సముద్రంలోకి పోయే నీటి వినియోగానికి ఏపీ అన్ని ప్రయత్నాలు చేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసి ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని కలిసింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఆదిలాబాద్ నుంచి మాజీ మంత్రి జోగురామన్న, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతోపాటు సీసీఐ సాధన సమితి సభ్యులను అందరినీ తీసుకొని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామిని కలిశామని అన్నారు. 1980వ దశకంలో ఏర్పాటు చేయబడ్డ సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ఎ÷-లాంట్ ఒకదశలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 6 వేల మందికి ఉద్యోగాలు కల్పించిందని అన్నారు. రాబోయే 100 సంవత్సరాల వరకు మీకు మైన్ స్టోన్ రిజర్వ్‌లు కూడా మీకు ఉన్నాయి. 4 లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీతో ఉన్న ఈ ప్లాంట్‌ను నడిపేందుకు అవకాశాలు సంపూర్ణంగా ఉన్నాయన్నారు. గతంలో 2019లో కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా మాటిచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఈ ప్లాంట్‌ను తప్పకుండా తెరిపిస్తామని పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చెప్పారు. ఎ÷-లాంట్‌ను తెరిపిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ గంగారాం కూడా మాటిచ్చారు. కానీ ఈ రోజు ఆదిలాబాద్ సీసీఐని తుక్కు కింద అమ్మేస్తున్నరని వారికి వివరంగా చెప్పడం జరిగిందన్నారు. సీసీఐ సాధన సమితి చేస్తున్న పోరాటం అభినందనీయం. మేం కూడా దీన్ని మళ్లీ నడపాలని కోరికతోనే ఉన్నామని కేంద్రమంత్రి అన్నారని కేటీఆర్ వెల్లడించారు. దాదాపు 230 ఎకరాలు అక్కడ ల్యాండ్ ఉన్నది. ఒక 770 ఎకరాలు ప్రైవేట్ పట్టా ల్యాండ్ కంపెనీకి ఉంది. అట్లాగే 1500పై చిలుకు ఎకరాలు లీజ్ ల్యాండ్ ఉంది. మరి 2 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో కొత్త ఫ్యాక్టరీతో పెడితే బాగుంటదన్నారు. ఏమైంది ఎందుకు





తెరవలేకపోతున్నరని అడిగితే రాష్ట్ర ప్రభుత్వం కొంత స్పందించడం లేదు.. సంవత్సర కాలంగా మేం ప్రయత్నం చేస్తున్నం. కానీ రాష్ట్ర ప్రభుత్వం మైనింగ్ లీజ్ పొడిగించాలి. వాళ్లు ముందుకు రావడం లేదు. మరి రాష్ట ప్రభుత్వం ఏం సబ్సిడీ ఇస్తదా.. ఏమన్నా పెట్టుబడి పెడ్తతా..? జీఎస్టీ మినహాయింపు ఇస్తదా? చెప్పమంటే చెప్పడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది నుంచి పెద్దగా స్పందించడం లేదని కేంద్రమంత్రి చెప్పారని కేటీఆర్ వివరించారు. సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రికి సీసీఐ సాధన సమితి తరపున ధన్యవాదాలుతెలియజేస్తూ.. మేం అధికారంలో ఉన్నప్పుడు సిర్పూర్ పేపర్ మిల్లు తెరిపించాం. అదే ఆదిలాబాద్‌జిల్లాలో మళ్లీ వెంబడ పడి తిరిగి తెరిపించి ఇవాళ వేలాది మందికిఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించినం. సీసీఐని పునరుద్దరిస్తామని ఎన్నికల ప్రచారంలో అమిత్ షా చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని కేంద్రమంత్రి చెప్పారు. సీసీఐని పునరుద్దరిస్తే వేలాదిమందికి ఉద్యోగాలు వస్తాయన్నారు.

# ఆర్మీ డిగ్రీ కాలేజీలో అడ్మిషన్లు

**భూదాన్ పోచంపల్లి,జూలై15(జై భీమ్ న్యూస్):**

భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముకి గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఆర్మీ డిగ్రీ మహిళా కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఈ నెల 18న దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ లకు బీఎస్సీ, ఎంపీసీ, ఎం ఎస్ సి, బి జెడ్ సి, ఎం జెడ్ సి, బీకాం సిఏ, బీకాం జి పి ఏ, ఎస్టీలకు ఎంపీసీ -1, బీకాం జి 2, మైనార్టీ బి జెడ్ సి -1 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అభ్యర్థులు స్క్రీనింగ్ పరీక్షకు ఈ నెల 18న ఉదయం 9 గంటల లోపు సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. కనీసం 152 సెంటీమీటర్ల ఎత్తు, కంటి చూపు, రన్నింగ్ షూస్, దుస్తుల నియమావళి, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రెండు ఫోటోలు, విద్యార్హత ఇంటర్మీడియట్ మార్కుల మెమో, ఎస్ఎస్సి, ఆధార్ కార్డ్, అన్ని ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలని, అన్ని స్క్రీనింగ్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఖాళీ సీట్ల లభ్యతకు లోబడి మాత్రమే ప్రవేశం కల్పించబడుతుందని తెలిపారు.

# నిర్మల్‌లో యువకుడి దారుణ హత్య

**నిర్మల్, జూలై15(జై భీమ్ న్యూస్):**

జిల్లా కేంద్రంలోని విశ్వనాథ్ పేట్ వైఎస్సార్ నగర్ కాలనీ సమీపంలో ఓ యువకుడి ని దుండగులు దారుణంగా హత్య చేశారు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. అదే కాలనీకి చెందిన అస్లం (23) అనే యువకుడు ఆటోలో వెళ్తుండగా ముగ్గురు వ్యక్తులు వాహనంలో వచ్చి ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారు. మెడ, కడుపులో కత్తులతో పొడిచి అక్కడి నుంచి పరారయ్యారు. గమనించిన స్థానికులు వెంటనే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. ఘటన స్థలాన్ని డీఎస్పీ శ్రీనివాస్ పరిశీలించారు. హత్యకు గల కారణాలు తెలుసుకుంటున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

# బోనాల జాతరలో హస్తకళా మేళా

**16 నుంచి హైదరాబాద్ హెచ్ఎండిఎ గ్రౌండ్‌లో ప్రదర్శన**

**హైదరాబాద్, జూలై15(జై భీమ్ న్యూస్):**

ఆషాఢమాస బోనాల మహోత్సవాల సందర్భంగా ఈనెల 16 నుంచి హైదరాబాద్‌లోని హెచ్ఎండీఏ గ్రౌండ్‌లో రాష్ట్రస్థాయి చేతివృత్తి కళాకారుల వస్తు ప్రదర్శన అమ్మకాల మేళా నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ , కమిషనర్ బాల మాయాదేవి తెలిపారు. బోనాల పండుగకు అవసరమైన అన్ని రకాల చేతివృత్తుల ఉత్పత్తులు ఒకే వేదికపై ప్రజలకు అందుబాటులో ఉండేలా ఈ మేళాను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క , పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ,వాకిటి శ్రీహరి , బీసీ సంక్షేమ శాఖ సలహాదారు వి.హెచ్. హనుమంతరావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు.గత ఏడాది 30 స్టాల్స్ ఏర్పాటు చేయగా, ఈ ఏడాది 60 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేతివృత్తులు కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, మేదరి, చేనేత , పూసల తదితర సంప్రదాయ కులవృత్తులకు చెందిన కళాకారులు తమ ఉత్పత్తులను నేరుగా ప్రజలకు విక్రయించే అవకాశాన్ని ఈ మేళా కల్పిస్తుందని ఆమె వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున ఈ మేళాను సందర్శించి సంప్రదాయ చేతివృత్తులను ఆదరించి మేళాను విజయవంతం చేయాలని కోరారు.

# ప్రకృతి పరిరక్షణలో విద్యార్థులు ముందుండాలి

**మిషన్ ప్రకృతి అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి అడ్లూరి**

**హైదరాబాద్, జూలై15(జై భీమ్ న్యూస్):**



భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, పచ్చని పర్యావరణాన్ని అందించాలంటే చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో ప్రకృతి పరిరక్షణపై అవగాహన, బాధ్యత పెంపొందించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రకృతిని కాపాడే ఉద్యమంలో గురుకుల విద్యార్థులు ముందుండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్ మాసాబ్‌ట్యాంక్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన 'మిషన్ ప్రకృతి అవార్డుల ప్రదానోత్సవం కార్క్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... ఉత్తమ పాఠశాలలు, ఉపాధ్యాయులు, విద్యార్థి ప్రకృతి మిత్రులకు అవార్డులు, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణను అత్యంత ప్రాధాన్య అంశంగా తీసుకుందని తెలిపారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని చెరువులు, కుంటలు, జలవనరులను పరిరక్షించి పునరుద్ధరించేందుకు హైడ్రా ద్వారా ప్రభుత్వం చేపడుతున్న చర్యలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఆక్రమణలకు గురైన చెరువులను పరిరక్షించడం, వర్షపు నీటి ప్రవాహ మార్గాలను పునరుద్ధరించడం, నగర పర్యావరణ సమతుల్యతను కాపాడటం ద్వారా భవిష్యత్ తరాలకు మెరుగైన జీవన వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని మంత్రి అన్నారు. మొక్కలు నాటడం, జీవవైవిధ్యాన్ని కాపాడడం, నీటి వనరులను సంరక్షించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి కార్యక్రమాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలని సూచించారు. గురుకుల విద్యార్థులు విద్యలోనే కాకుండా పర్యావరణ పరిరక్షణలోనూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నారని మంత్రి అభినందించారు. మిషన్ ప్రకృతి వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు.



# సీతమ్మసాగర్‌కు పర్యావరణ అనుమతులు

**కేంద్రంతో నిరంతర సంప్రదింపులు**
**ఉమ్మడి జిల్లాకు గోదావరి జలాల తరలింపు**
**ప్రధాన అంశాలపై మంత్రి ఉత్తమ్‌తో తుమ్మల చర్చ**

**హైదరాబాద్,జూలై15(జై భీమ్ న్యూస్):**

అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు వీలైనంత త్వరగా లభించేలా కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సీతారామ ఎత్తిపోతల పథకంతోపాటు సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన సమస్యలను మంత్రి ఉత్తమ్ దృష్టికి తుమ్మల తీసుకెళ్లారు. రేపు మంత్రి ఉత్తమ్ ప్రాజెక్ట్ సందర్శన వెళ్తున్న నేపథ్యంలో సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల విజజప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ

(ఎంవోఈఎఫ్అండ్‌సీసీ) అనుసరిస్తున్న ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్‌వోపీ)కు సంబంధించిన అంశం సుప్రీంకోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉండటంతో మార్చి 2023 నుంచి ప్రాజెక్టు పనులు నిలిచిపోయిన సంగతిని గుర్తుచేశారు. ఈ న్యాయపరమైన చిక్కులు వీలైనంత త్వరగా పరిష్కారమయ్యేలా, పర్యావరణ అనుమతులు మంజూరయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని స్థాయిల్లోనూ కృషి చేస్తోందని వివరించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో సమన్వయంతో పనిచేస్తూ, కేంద్ర మంత్రులు, శాఖలు, అధికారుల వద్ద అన్ని విధాలుగా ప్రయత్నాలు కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. అనుమతులు లభించిన వెంటనే పనులు పునఃప్రారంభమై, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రైతాంగానికి సాగునీటి ప్రయోజనాలు త్వరితగతిన అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు జిల్లాల్లోని వేలాది ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయితే స్థానిక రైతాంగానికి పెద్దఎత్తున ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో పంప్‌హౌస్-1, పంప్‌హౌస్-2 మధ్య దోమలవాగుపై ప్రస్తుతం ఉన్న 0.20 టీఎంసీల నిల్వ సామర్థ్యాన్ని 0.50 టీఎంసీలకు పెంచే ప్రతిపాదనపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో చర్చించినట్లు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నిల్వ సామర్థ్యం పెరిగితే ఎత్తిపోతల పథకం మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని, రెండు పంప్‌హౌస్‌ల మధ్య నీటి లభ్యత స్థిరంగా ఉంటుందని మంత్రి వివరించారు. ఈ ప్రతిపాదనకు నీటిపారుదల శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారని,



కార్యరూపంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని మంత్రి తుమ్మల వెల్లడించారు. సీతారామ ప్రధాన కాలువపై పంప్‌హౌస్-1, 2, 3 మధ్య అవసరమైన చోట్ల ఎస్కేప్ రెగ్యులేటర్ల ఏర్పాటు అంశంపైనా విస్తృతంగా చర్చించినట్లు మంత్రి తెలిపారు. వర్షాకాలంలో అధిక వరద ప్రవాహం ఏర్పడినప్పుడు కాలువకు నష్టం వాటిల్లకుండా ఉండేందుకు, నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు ఈ రెగ్యులేటర్లు ఎంతో దోహదపడతాయని వివరించారు. కాలువ నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడం, అధిక ప్రవాహాన్ని నియంత్రించడం లక్ష్యంగా అవసరమైన సాంకేతిక పరిశీలనలు చేపట్టాలని అధికారులను ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశించినట్లు వివరించారు. సత్తుపల్లి ట్రంక్ కాలువలోని యాతలకుంట సొరంగం తవ్వకం పూర్తయిందని, ప్రస్తుతం లైనింగ్ పనులు వేగంగా సాగుతున్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 2026 ఆగస్టు నాటికి లైనింగ్ పూర్తి చేసి నీటి విడుదలకు సిద్ధం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సొరంగం పూర్తయితే సత్తుపల్లి ప్రాంత రైతాంగానికి సాగునీటి లభ్యత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. సొరంగం నిర్మాణ బిల్లుల చెల్లింపులను త్వరగా విడుదల చేస్తామని ఉత్తమ్ కుమార్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. బిల్లుల చెల్లింపులు సకాలంలో జరిగితే నిర్మాణ సంస్థలు మరింత వేగంగా పనులు కొనసాగించే వీలుంటుందని మంత్రి అభిప్రాయపడ్డారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పరిహార చెల్లింపులను తక్షణమే విడుదల చేయాలని మంత్రి కోరగా, అవసరమైన చర్యలు తీసుకుంటామని ఉత్తమ్ కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. భూసేకరణ పరిహారం అందితే బాధిత రైతులకు ఊరట లభించడంతోపాటు ప్రాజెక్టు పనులు కూడా ఎలాంటి అవాంతరాలు లేకుండా ముందుకు సాగుతాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాల్లో అత్యధిక భూములు ఆయిల్‌పామ్ సాగులో ఉన్నందున, సంప్రదాయ డిస్ట్రిబ్యూటరీ కాలువలకు బదులు పైపుల ద్వారా సాగునీటి పంపిణీసాధ్యాసాధ్యాలను పరిశీలించాలని మంత్రి సూచించారు. ఆయిల్‌పామ్ తోటలకు నిరంతరం, నియంత్రిత పద్ధతిలో నీరు అందించేందుకు పైప్డ్ ఇరిగేషన్ విధానం మరింత అనుకూలంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనిపై సమగ్ర ప్రతిపాదనలు అత్యవసరంగా సిద్ధం చేయాలని మంత్రి ఉత్తమ్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. సీతారామ ప్రధాన కాలువపై జూలూరుపాడు సొరంగం నిర్మాణం వివిధ కారణాలతో నిలిచిపోయిన విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ పనులను ప్రాధాన్యతతో పునఃప్రారంభించి, పాలేరు జలాశయానికి వీలైనంత త్వరగా నీటిని అందించేలా చర్యలు చేపట్టాలని కోరగా, నిర్ణీత గడువులో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి వెల్లడించారు. పాలేరు జలాశయానికి నీరు చేరితే ఖమ్మం జిల్లాలోని పలు మండలాల్లో సాగు, తాగునీటి అవసరాలు తీరతాయని మంత్రి పేర్కొన్నారు. మొత్తంమీద, సీతారామ, సీతమ్మసాగర్ ప్రాజెక్టుల్లో పెండింగ్‌లో ఉన్న అన్ని అంశాలను సమన్వయంతో పరిష్కరించుకుని, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రైతాంగానికి సాగునీటి ప్రయోజనాలు త్వరితగతిన అందించే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఇరువురు మంత్రులు ఈ సమావేశంలో పునరుద్ఘాటించారు.

# పారిశ్రామికి అభివృద్ధి లక్ష్యంగా ప్రోత్సాహం

**గత ప్రభుత్వాల పాలసీలను కొనసాగిస్తున్నాం**
**మా ప్రభుత్వానికి పాలసీ పెరాలసిస్ లేదు**
**పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు 9 టీఎంసీల నీటికి యత్నం**
**దివిటిపల్లిలో అమరరాజా బ్యాటరీ ప్రారంభించిన సీఎం రేవంత్**







**మహబూబ్‌నగర్,జూలై15(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా గత ప్రభుత్వాల పాలసీలను కొనసాగిస్తున్నామని, అందులో మంచివుంటే మరింత మెరుగ్గా ముందుకు సాగుతున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మా ప్రభుత్వానికి పాలసీపెరాలసిస్ లేదని అన్నారు. గత ప్రభుత్వాల పాలసీలను మరింత మెరుగుపర్చి ముందుకు తీసుకెళ్తున్నాం అని అన్నారు. 1994 నుంచి 2004వరకు చంద్రబాబునాయుడు, 2004 నుంచి 2014వరకు వైస్ రాజశేఖర్ రెడ్డి, 2014 నుంచి 2023డిసెంబర్ వరకుగత ప్రభుత్వాలు తీసుకువచ్చిన పాలసీలను మా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందన్నారు. గతప్రభుత్వాలపాలసీల్లో ఉన్న మంచి మేం కూడా ప్రోత్సహిస్తున్నాం.. మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో అమర రాజా గిగా కారిడార్‌లో కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ తయారీ యూనిట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మంత్రులు శ్రీధర్ బాబు,జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి,అమర రాజా గ్రూప్ చైర్మన్ గల్లా జయదేవ్,ప్రభుత్వ విప్ యన్నం శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ లు డీకే అరుణ,మల్లు రవి, ఉమ్మడి జిల్లా ఎంఎల్ఏ లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హాజరయ్యారు. అమర రాజా గిగా కారిడార్‌లో కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ తయారీ యూనిట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ప్లాంట్ ఆవరణలో ముఖ్యమంత్రి మొక్క నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరరాజా అద్భుతమైన పరిశ్రమను ఇక్కడ ఏర్పాటు చేసిందని, 1983 లో అమరరాజా చిత్తూరు జిల్లాలో మొదటిసంస్థను ఏర్పాటు చేసిందన్నారు. అమర రాజా సంస్థ ఏర్పాటు చేసి 40 యేళ్లు అవుతోందన్నారు. అమర రాజా గ్లోబల్ సంస్థ.. అంటూ అమర రాజా కు దేశంలో పోటీ లేదన్నారు. చైనా, జపాన్, జర్మని, కొరియా లాంటి దేశాలనుఆదర్శంగా తీసుకుని అమర రాజా సంస్థ పనిచేస్తోందన్నారు. ప్రపంచంలో చైనా ఈవీవెహికిల్స్ కు లీడర్ గా ఉంది.. ఈవీ లో చైనాతో అమర రాజా సంస్థ పోటీ పడిపనిచేస్తోంది.. కాలుష్యం వేగంగా విస్తరిస్తోంది.. వాతావరణంలో మార్పులు వేగంగా వస్తున్నాయి.. ఎలినినో ప్రభావం కారణంగా వర్షాలు పడటం లేదు.. రైతులు ఇబ్బంది పడుతున్నారు.. కోవిడ్ తర్వాత వాతావరణంలోచాలా మార్పులు వచ్చాయని సిఎం అన్నారు. కాలుష్యం తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది.. కాలుష్య నియంత్రలోఈవీవెహికిల్స్అవసరం ఉంది.. దివిటిపల్లి అమర రాజా యూనిట్ లో 700 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు..ఇందులో 400 మంది మహిళా ఉద్యోగులు ఉండటంమహిళా సాధికారిత కు నిదర్శనం.. తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా పాలసీలుతీసుకువస్తున్నాం.. ప్రస్తుతం దేశ జీడీపీలో5 శాతం తెలంగాణ వాటా గా ఉంది.. కాని నేను దీనిపైన సంతోషంగా లేను.. దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచడమే మా లక్ష్యం.. 2034 నాటికి తెలంగాణను వన్ట్రిలియన్డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్నదే మా ధ్యేయం అన్నారు. అమర రాజా లాంటి సంస్థలు తెలంగాణ రైజింగ్ కు మద్దతుగా ఉంటున్నాయి.. తెలంగాణనుక్యూర్, ప్యూర్, రేర్ గా విభజించిపాలసీలు రూపొందించి ముందుకు వెళ్తున్నాం.. తెలంగాణ పరిశ్రమలు పెట్టాలంటే మౌలిక సదుపాయాలు ముఖ్యం.. పారదర్శకంగా విధానాలు రూపొందించుకుని ప్రభుత్వం ముందుకు వెళ్తోంది.. ఢిల్లీకి రాజు అయినా తల్లికి బిడ్డ అన్నట్లు గా నేను పాలమూరుబిడ్డను. ఆదర్శవంతంగా జిల్లా గా మహబూబ్నగర్ ను తీర్చిదిద్దుతున్నాం.. ఒకప్పుడుకరువు జిల్లాగా ఉండే మహబూబ్నగర్ ఇప్పుడు ఇతరజిల్లాలనుదత్తత తీసుకునే స్థాయికి ఎదిగాం.. విద్య లో భాగంగా ట్రిబుల్ ఐటీ, ఇంజనీరింగ్ కాలేజీలు,ఏటీసీసెంటర్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ జిల్లాలో ఏర్పాటు చేశాం.. బ్లూ కాలర్ జాబ్ ల కోసం ఏటీసీలు, పాలిటెక్నిక్ లు ఏర్పాటు చేస్తున్నాం.. ఉమ్మడి జిల్లాలోని కల్వకుర్తి, బీమా, ఆర్డీఎస్, నెట్టంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం.. త్వరలోనే మహబూబ్‌గర్ జిల్లా ప్రజలకుశుభవార్త వినిపిస్తున్నాం. పక్క రాష్ట్రంతో సంప్రదింపులుజరుగుతున్నాయి.. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు 90 టీఎంసీ లు సాధించే దిశగాచర్చలుజరుగుతున్నాయి.. డిండి ప్రాజెక్టుకు 30 టీఎంసీ కేటాయింపుల పై చర్చలుజరుపుతున్నాం.. పరిశ్రమలకు అనుకూల వాతావరణంసృష్టించి జిల్లా లో ఉపాధి అవకాశాలుకల్పిస్తాం.. పాలమూరు జిల్లాలో చాలా మంది రైతులు అమర రాజా కు భూములు ఇచ్చారు.. అత్యధిక ఉద్యోగాలు వాళ్లకుఇవ్వాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ఆర్ అండ్ బీ మినిస్టర్ గా గల్లాజయ్ దేవ్ తల్లి గల్లా అరుణ కొడంగల్ లో చాలా రోడ్లు మంజూరు చేశారు.. నేను రెండో సారి గెలవడానికి నాకు అవి ఉపయోగపడ్డాయని రేవంత్ అన్నారు.

# ఐటి ఎగుమతులు ఢమాల్

**దిగజారుతున్న హైదరాబాద్ ప్రభ**
**గోదావరి జలాలు లిఫ్ చేయకుండా బాబుకు దాసోహం**
**మండిపడ్డ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్**

**హైదరాబాద్,జూలై15(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ అనగానే ఒకప్పుడు చార్మినార్ గుర్తొచ్చేది ..ఇపుడు ఐటీ ,ఫార్మా పరిశ్రమలకు హైదరాబాద్ పేరు గాంచిందని ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ అన్నారు. వేగంగా పురోగమిస్తున్న నగరాలలో హైదరాబాద్ ఒకటిగా ఉన్న పరిస్థితి నుంచి రేవంత్ పాలనలో దిగజారే దాకా వెళ్తోందన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. 2014లో 50 వేల కోట్ల రూపాయలు ఉన్న ఐటీ ఎగుమతులను 2023లో 2 లక్షల కోట్లు దాటేలా కేటీఆర్ శ్రమించారు. 3 లక్షల ఐటీ ఉద్యోగాల స్థాయి నుంచి కేటీఆర్ 9 లక్షల ఐటీ ఉద్యోగాల స్థాయికి కేటీఆర్ హైదరాబాద్‌ను మార్చారు.. ఇపుడు అందరూ సిగ్గుపడేలా పరిస్థితి మారింది. రేవంత్ రెడ్డి 18 గంటలు కష్టపడి ఐటీ పరిశ్రమను చంపేసే పని చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ కు కాగ్నిజెంట్ రాం రాం అన్నది.. 15 వేల నుంచి 20 వేల ఉద్యోగాలు కల్పించే కాగ్నిజెంట్ విశాఖకు తరలుతోంది. కాగ్నిజెంట్‌ను రెండు చోట్ల విస్తరించేలా గతంలో రెండు ఎంఓయూలు కుదిరాయి. అయినా కాగ్నిజెంట్ హైదరాబాద్ నుంచి విశాఖకు మారుతోంది. లోకేష్ దగ్గర ఉన్న మంత్ర దండం ఏమిటీ..? రేవంత్ దగ్గర లేని దేమిటన్నారు. 7 వేల ఐటీ ఉద్యోగాలు తగ్గాయని భట్టి అసెంబ్లీలోనే చెప్పారు. రేవంత్ రెడ్డి ఉద్యోగాలను మింగేస్తున్నారు. కేటీఆర్ సగటున 60 వేల ఉద్యోగాలు పెంచితే రేవంత్ రెడ్డి 6 వేల ఉద్యోగాలు తగ్గిస్తున్నాడు. ఇప్పటికే లక్షా 20 వేల ఉద్యోగాలు కోల్పోయాం. మంత్రి శ్రీధర్ బాబు పరిస్థితి కుడిదిలో పడ్డ ఎలుకలా తయారైంది.. మాట్లాడితే మంత్రి పదవి పోతుంది అనే భయం ఉందన్నారు. ఐటీ మీద ఆధార పడుతున్న వారి పరిస్థితి ఏమిటీ..? దావోస్ పోయి పెద్దపెద్ద మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి తెచ్చిన పెట్టుబడులపై శ్వేత పత్రం ప్రకటించాలని దాసోజ్ శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. దుర్గం చెరువు దగ్గర నిర్మాణ వ్యర్థాల కుప్ప పెద్దది అవుతోంది. మరో జవహర్ నగర్ డంప్ యార్డ్ తయారవుతోంది. కేటీఆర్ హయాంలో టీఎస్ఐ పాస్‌తో 18 లక్షలకుపైగా ఉద్యోగాలు ప్రైవేటు రంగంలో వచ్చాయి. కాళేశ్వరం నీళ్లు ఆంధ్రాకే.. ఐటీ పరిశ్రమలు ఆంధ్రకేనా..? రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రా ?ఆంధ్రాకు ముఖ్యమంత్రా ? లేక ఏపీ సీఎం చప్రాసా అంటూ ప్రశ్నలు కురపించారు. జాబ్ క్యాలెండర్ ఏమైంది..? నిరుద్యోగులు ఉద్యోగాలు అడిగితే గొడ్లను బాదినట్టు బాదుతున్నారు..హిట్లర్ పాలనతో పెట్టుబడులు వస్తాయా ? .. సీఎం రక్తం ,బూతు భాషలతో రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయా.. ? కాళేశ్వరంతో నీళ్లు ఇయ్యమంటే రక్తం కావాలంటాడు..గోదావరి జలాలు లిఫ్ట్ చేస్తే కేసీఆర్ కు పేరు వస్తుందని రేవంత్ భయపడుతున్నాడని మండిపడ్డారు.

## ఉద్యోగుల పిఆర్‌సి వెంటనే ప్రకటించాలి

**తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్**

జగిత్యాల,జూలై15(జై భీమ్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి భోగ రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోరుట్ల పట్టణంలోని సిద్దార్థ పాఠశాలలో బుధవారం ఫెడరేషన్ జోన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో పీఆర్‌సీ ఇస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు గడిచినా దాని గురించి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఇచ్చిన హామీలను ఆమలు చేయకపోవడం ఉద్యోగులు, ఉపాధ్యాయులను మోసం చేయడమేనని ఆరోపించారు. హక్కుల కోసం పోరాడితే గొంతెమ్మ కోర్కెలు కోరినట్లుగా చిత్రీకరిస్తూ ప్రజల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులను చులకన చేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నామని పేర్కొన్నారు. కొత్త పేర్లతో పాఠశాలలు ఏర్పాటు చేసి, ప్రస్తుతం ఉన్న పాఠశాలలను రేషనలైజేషన్ పేరిట 27 వేల పాఠశాలలను, 4 వేలకు కుదించడం అనే అశాస్త్రీయ విధానానికి స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు తమ సర్వీస్ మొత్తంలో ఏ ఒక్క పదోన్నతి కూడా పొందకుండా పదవీ విరమణ పొందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయ పోస్టును కేటాయించి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. 2023లో మల్టీజోన్ పరిధిలో ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొంది వివిధ జిల్లాలకు వెళ్లిన వారికి బదిలీ అవకాశం కల్పించాలని సూచించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2003 డీఎస్సీ ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పద్ధతిని అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందుకు వచ్చిందని, తెలంగాణ ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొక్కుల రామచంద్రం, ప్రధాన కార్యదర్శి ఎడ్ల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టవిరుద్ధంగా పోడు చేస్తే చర్యలు తప్పవు

**అటవీ అధికారి హెచ్చరిక**

భద్రాద్రి కొత్తగూడెం,జూలై15(జై భీమ్ న్యూస్): అటవీ హక్కుల చట్టం ప్రకారం చెల్లుబాటయ్యే అటవీ హక్కు పత్రాలు లేకుండా భూముల్లో పోడు సాగు చేయవద్దని, దుక్కులు దున్ని పంటలు వేయొద్దని ముసలిమడుగు సెక్షన్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అనార్కలి అన్నారు. బుధవారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని బుడ్డగూడెం గ్రామంలోని ఆదివాసీలకు అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, పోడు సాగుపై జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. చట్ట విరుద్ధంగా అడవులను నరికి ప్రభుత్వ ప్లాంటేషన్లు ధ్వంసం చేసి పోడు సాగు చేస్తే అటవీ చట్టాలు, ఇతర సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్తగా అడవులను ఆక్రమించి పోడు భూములు సృష్టించవద్దని, అడవులకు నిప్పు పెట్టకూడదని, వన్యప్రాణులను వేటాడరాదని, అటవీ సంపదను భావితరాలకు పరిరక్షించడం ప్రతిఒక్కరి బాధ్యత అని వివరించారు. అటవీ పరిరక్షణలో గ్రామస్తులు అటవీశాఖ సిబ్బందికి సహకరించాలని, ఎలాంటి అక్రమాలు అడవుల్లో జరిగినా అటవీ అధికారులకు దసమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సదస్సులో సోంపల్లి మాజీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు, కార్యదర్శి వెంకటేశ్వర్లు, బీట్ ఆఫీసర్లు సోడె శ్రీరాములు, మడకం వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## 23న నే జననాయగన్ విడుదలకు రెడీ




తమిళనాడు ముఖ్యమంత్రి, కథానాయకుడు విజయ్ అభిమానులకు శుభవార్త. ఆయన కీలక పాత్రలో నటించిన ఆఖరి చిత్రం 'జన నాయగన్' విడుదల తేదీ ఖరారైంది. జులై 23న ఈ మూవీ విడుదల చేయనున్నట్లు ఓ టికెట్ బుకింగ్ యాప్ ప్రకటించింది. 24న విడుదలవుతుందని తొలుత ప్రకటించారు. కానీ ఒకరోజు ముందే వస్తోంది. దీంతో సామాజిక మాధ్యమాల వేదికగా విజయ్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ మూవీ సెన్సార్ సమస్య కారణంగా వాయిదా పడుతూ వచ్చింది. ఈ మధ్యలో కోర్టు కేసులు, విచారణలు, సీబీఎఫ్‌సీపునః పరిశీలన తర్వాత ఇటీవల సెన్సార్ పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి 'ఏ' సర్టిఫికెట్‌ను సెన్సార్ బోర్డు జారీ చేసింది. దాదాపు 183 నిమిషాల నిడివితో 'జన నాయగన్' ప్రేక్షకుల ముందుకు రానుంది. హెచ్.వినోద్ దర్శకత్వంలో ముస్తాబైన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ని కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె.నారాయణ నిర్మించారు. పూజా హెగ్డే కథానాయిక. మమితా బైజు కీలక పాత్ర పోషించింది.

## అల్లు అర్జున్‌తో మలయాళ దర్శకుడు బసిల్ జోసెఫ్ సినిమా

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో మలయాళ దర్శకుడు బసిల్ జోసెఫ్ సినిమా చేయబోతున్నారనే వార్తలు గత కొంతకాలంగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే ఇప్పటివరకు ఈ ప్రాజెక్టుపై అధికారిక ప్రకటన రాకపోయినా, తాజాగా బసిల్ జోసెఫ్ చేసిన ఓ సోషల్ మీడియా పోస్ట్ ఈ వార్తలకు మరింత బలం చేకూర్చింది. బసిల్ జోసెఫ్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఐకాన్ అని రాసి ఉన్న క్యాప్ ఫొటోను షేర్ చేశారు. ఈ ఒక్క పోస్టే ప్రస్తుతం టాలీవుడ్, మాలీవుడ్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. 'ఐకాన్' అనేది అల్లు అర్జున్‌కు అభిమానులు పెట్టిన బిరుదు కావడంతో, ఈ పోస్ట్ ఆయనతో చేయబోయే సినిమాపై పరోక్షంగా ఇచ్చిన హింట్ అని నెటిజన్లు భావిస్తున్నారు. అల్లు అర్జున్, బసిల్ జోసెఫ్ కలిసి సినిమా చేయనున్నారనే ప్రచారం చాలా రోజులుగా సాగుతోంది. ఇటీవల అల్లు శిరీష్ వివాహ వేడుకలో బసిల్ జోసెఫ్ పాల్గొనడం కూడా ఈ ఊహాగానాలకు మరింత బలం ఇచ్చింది. ఇద్దరి మధ్య కథా చర్చలు ఇప్పటికే జరిగినట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే ప్రాజెక్టును ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. 'మిన్నల్ మురళి'తో సూపర్ హీరో జానర్‌లో తన సత్తా చాటిన బసిల్ జోసెఫ్, 'శక్తిమాన్' కథను అల్లు అర్జున్‌తో తెరకెక్కించ బోతున్నారనే ప్రచారం కూడా జరిగింది. అయితే ఆ వార్తలను దర్శకుడు ఇప్పటికే ఖండించారు. బన్నీతో చేయబోయేది పూర్తిగా కొత్త కథేనని స్పష్టం చేశారు. కథ వివరాలను మాత్రం గోప్యంగా ఉంచుతున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను అల్లు కుటుంబానికి చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ నిర్మించే అవకాశాలు ఉన్నట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. అధికారిక ప్రకటన వచ్చే వరకు దీనిపై పూర్తి స్పష్టత రానప్పటికీ, ప్రాజెక్ట్ దాదాపు ఖరారైనట్లే ప్రచారం సాగుతోంది.ప్రస్తుతం అల్లు అర్జున్ దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'రాకా' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా పూర్తయ్యాక దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో మరో భారీ ప్రాజెక్ట్ చేయనున్నారు. ఈ రెండు చిత్రాల తర్వాతే బసిల్ జోసెఫ్ దర్శకత్వంలో సినిమా ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. సమాచారం ప్రకారం, అట్లీ సినిమా బన్నీ కెరీర్‌లో 22వ చిత్రం కాగా, లోకేష్ మూవీ 23వ చిత్రంగా రానుంది. బసిల్ జోసెఫ్ ప్రాజెక్ట్‌ను అల్లు అర్జున్ తన 25వ చిత్రంగా ఎ÷–లాన్ చేస్తున్నట్లు టాలీవుడ్‌లో ప్రచారం జరుగుతోంది.

## ప్రభాస్ అంటే ..మాంచి భోజనం గుర్తుకొస్తుంది

### హిరోయిన్ పూజా హెగ్డే ఆసక్తికర వ్యాఖ్య



స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే తాజాగా ప్రభాస్ గురించి చెప్పిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రభాస్‌తో కలిసి రాధేశ్యామ్ సినిమాలో నటించిన రోజులను గుర్తు చేసుకుంటూ ప్రభాస్ వ్యక్తిత్వం, ఆయన ఆతిథ్యం గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఇటీవల పూజా ఓ మీడియాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో పూజా హెగ్డే మాట్లాడుతూ.. 'ప్రభాస్ పేరు చెప్పగానే నాకు ముందుగా గుర్తొచ్చేది భోజనమే అని ఆయన భోజనాన్ని దొంగిలించాలనిపిస్తుందని అన్నారు. రాధేశ్యామ్ షూటింగ్ సమయంలో ఆయన పంపించే ఫుడ్ డబ్బా కోసం అందరం ఎదురు చూసేవారని.. నాకు కూడా ప్రతిరోజూ ఎంతో రుచికరమైన వంటకాలు పంపించేవారు' అని చెప్పారు. ఆమె ఇంకా మాట్లాడుతూ.. 'రాధేశ్యామ్ షూటింగ్‌కు సంబంధించిన ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయి. కానీ వాటిలో నాకు ఎక్కువగా గుర్తుండిపోయింది ప్రభాస్ పంపించే భోజనమే. ఆయన పంపించే డబ్బా ఎప్పుడూ ప్రత్యేకంగా ఉండేది. ఎంతో ప్రేమగా అందరికీ ఆహారం పంపించేవారు. నాకు కూడా చాలా రకాల వంటకాలు తినిపించారు. ఆ ఆతిథ్యాన్ని ఎప్పటికీ మర్చిపోలేను' అని తెలిపారు. ఇదిలాఉంటే.. ప్రభాస్ షూటింగ్ సెట్స్‌లో తన సమచర నటులు, సాంకేతిక నిపుణులకు ఇంటి భోజనం పంపించడం కొత్త విషయం కాదు. ఇప్పటికే సైఫ్ అలీఖాన్, కరీనా కపూర్, శ్రద్ధా కపూర్, ఫృథ్వీ రాజ్ సుకుమారన్ వంటి స్టార్లు ఆయన ఆతిథ్యానికి ఫిదా అయ్యారు. ఇప్పుడు పూజా హెగ్డే కూడా అదే విషయాన్ని మరోసారి ప్రస్తావించడంతో ప్రభాస్ అభిమానులు రాజు ఎక్కడ ఉన్నా రాజేరా అంటూ ఈ వ్యాఖ్యలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు.

## వారణాసి కోసం 14 నెలలుగా పనిచేస్తున్నా



### రాజమౌళి టేకింగ్ డిఫరెంట్ అంటూ ప్రియాంక కామెంట్

రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ హీరోగా భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న చిత్రం 'వారణాసి'. మహేశ్‌కు జోడీగా ప్రియాంక చోప్రా మందాకిని పాత్రలో సందడి చేయనున్నారు. తాజాగా ఓ పాడ్ కాస్ట్‌లో ఆమె ఈ సినిమా గురించి మాట్లాడారు. నేను 14 నెలలుగా ఈ సినిమా కోసం పనిచేస్తున్నాను. సినిమాను తెరకెక్కించడానికి రాజమౌళి చాలా సమయం తీసుకుంటారనే సంగతి మనందరికీ తెలిసిందే. ప్రతి సన్నివేశాన్ని క్షుణంగా పరిశీలిస్తారు. ఈ సినిమాలో నేను అద్భుతమైన స్లో మోషన్ జంప్స్ చాలా చేశాను. ప్రస్తుతానికి నేనింతకంటే ఎక్కువ చెప్పలేనని తెలిపారు. ఇటీవల కూడా వారణాసి గురించి ప్రియాంక మాట్లాడారు. తాను ఇప్పటివరకు చేసిన సినిమాలకు ఇది పూర్తి భిన్నమైనదని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ సినిమాలోని కీలక సన్నివేశాల షూటింగ్ పూర్తి చేసినట్లు రాజమౌళి తెలిపారు. అక్టోబరు నాటికి మొత్తం షూటింగ్ పూర్తవుతుందని వెల్లడించారు. ఆ తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలు పెట్టి, వచ్చే ఏడాది జనవరి లేదా ఫిబ్రవరి నుంచి ప్రమోషన్స్ ప్రారంభించే అవకాశం ఉంది. ఏప్రిల్ 7న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది

## వంటలతో కాలక్షేపం చేస్తున్న ..మా ఇంటి బంగారం

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత వ్యక్తిగత జీవితంలో చోటుచేసుకుంటున్న మార్పులు అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఒకప్పుడు తనకు వంట చేయడం పెద్దగా రాదని, కిచెన్‌లో గడపడం కంటే షూటింగ్‌లు, కెరీర్‌పైనే ఎక్కువ దృష్టి పెట్టేదానినని చెప్పిన సమంత.. ఇప్పుడు పూర్తిగా మారినట్టు కనిపిస్తుంది. ప్రస్తుతం ఆమె రాయలసీమ సంప్రదాయ వంటకాలను నేర్చుకోవడంలో ఆసక్తి చూపుతున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సమంత సన్నిహితుల సమాచారం ప్రకారం, ప్రస్తుతం ఆమె ఇంట్లోనే ఎక్కువ సమయం గడుపుతూ రాయలసీమ ప్రత్యేక వంటకాలను నేర్చుకుంటున్నారట. ఘాటు రుచులు, ప్రత్యేకమైన మసాలాలు, సంప్రదాయ తయారీ విధానాలతో ప్రసిద్ధి చెందిన సీమ వంటలను ఎంతో ఆసక్తిగా నేర్చుకుంటూ, స్వయంగా తయారు చేసి రుచి చూస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె ప్రశాంతమైన కుటుంబ జీవితాన్ని ఆస్వాదిస్తూ, ఇంటి వాతావరణంలో ఎక్కువ సమయం గడుపుతున్నారు. దీంతో గతంలో చేయలేకపోయిన ఎన్నో విషయాలను ఇప్పుడు ఆసక్తిగా నేర్చుకుంటున్నారని సమాచారం. ప్రస్తుతం ప్రెగ్నెంట్‌గా ఉన్న సమంత బయట కార్యక్రమాలను తగ్గించి విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విరామ సమయంలో వంటపై దృష్టి పెట్టడం ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఆరోగ్యకరమైన, ఇంట్లో తయారైన ఆహారం ఈ సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తూ, పోషకాహారంతో కూడిన సంప్రదాయ వంటకాలను నేర్చుకుంటున్నారని సన్నిహితులు చెబుతున్నారు. తెలుగు కుటుంబంలో కొత్త జీవితాన్ని ప్రారంభించిన తర్వాత తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, స్థానిక వంటకాలపై సమంతకు మరింత ఆసక్తి పెరిగిందని ఇండస్ట్రీ వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా రాయలసీమ వంటకాల ప్రత్యేక రుచిని ఆమె ఎంతో ఇష్టపడుతున్నట్లు సమాచారం. కుటుంబ సభ్యుల కోసం స్వయంగా వంట చేసి వడ్డించడం ద్వారా కొత్త ఆనందాన్ని పొందుతున్నారని తెలుస్తోంది. ఇటీవల విడుదలైన 'మా ఇంటి బంగారం' చిత్రంలో ఓ ఇంటి కోడలిగా సమంత ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. సినిమాలో కుటుంబానికి అండగా నిలిచే పాత్రలో కనిపించిన ఆమె.. ఇప్పుడు నిజ జీవితంలో కూడా కుటుంబంతో కలిసి గడుపుతూ, వంటకాలు నేర్చుకోవడం ద్వారా మరో కొత్త కోణాన్ని పరిచయం చేస్తున్నట్లు అభిమానులు భావిస్తున్నారు.

